# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 129 | హైదరాబాద్ | శనివారం 08-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

వీళ్లేం సెలబ్రిటీలు?
రైనా, శిఖర్ ధావన్‌లపై సజ్జనార్ తీవ్ర ఆగ్రహం

## నేటి భారతం

- భారతీయ మేధస్సు సముద్రం లాంటిది..
- అంతులేని లోతుతో దాని శక్తి అపారమైనది.
- జ్ఞానం భారతీయుల రక్తంలో కలిసిపోయింది.. అది మనకు ఆత్మవిశ్వాసం, ఆవిష్కరణ, ఆధ్యాత్మికతను కలిగిస్తుంది.
- ప్రపంచం నేడు టెక్నాలజీతో ముందుకెళ్తోంది.. కానీ ఆ టెక్నాలజీకి రూపం ఇచ్చింది భారతీయుల మేధస్సే.
- మన మేధస్సు కేవలం ఐటీ రంగంలో కాదు.. తత్వశాస్త్రం నుండి అన్ని శాస్త్రాల వరకు ప్రతి రంగంలో ప్రకాశిస్తుంది.
- భారతీయ మేధస్సు అంటే.. కష్టాల్లో కూడా పరిష్కారాన్ని కనుగొనే ఒక కళ.
- ప్రపంచం ఎదురుచూస్తోంది భారతీయ ఆలోచనలకోసం..
- ఎందుకంటే ఆ ఆలోచనలు ప్రపంచ భవిష్యత్తును మలుస్తాయి.
- భారతీయ విద్యార్థి ప్రపంచంలో ఎక్కడికెళ్లినా.. జ్ఞానపు వెలుగునే విరజిమ్ముతాడు.
- మన మేధస్సు కేవలం తెలివి కాదు.. అది సంస్కృతి, విలువలు, సత్యాల కలయిక.
- మన పూర్వికులు శూన్యాన్ని కనుగొన్నారు.. మన తరం దానిని శక్తిగా మార్చింది.
- భారతీయ మేధస్సు కేవలం ఆలోచించదు.. అది మార్గాన్ని చూపిస్తుంది.



11లో

## జై షా జోక్యంతో... ప్రతీక రావల్ కు అందిన వరల్డ్ కప్ విన్నర్ మెడల్

- భారత క్రికెటర్ ప్రతీక రావల్‌కు 2025 వన్డే ప్రపంచకప్ పతకం
- గాయం కారణంగా ఫైనల్ మ్యాచ్‌కు దూరమైన ప్రతీక
- ఐసీసీ నిబంధనల ప్రకారం ఫైనల్ స్క్వాడ్‌కు మాత్రమే పతకాలు
- ఐసీసీ చైర్మన్ జై షా ప్రత్యేక చొరవతో అదనపు పతకం

## అడ్డగోలుగా ఫీజులు పెంచుతున్నారు.. బకాయిలు ఈరోజు కాకుంటే రేపు వస్తాయి

: కాలేజీలపై రేవంత్ రెడ్డి ఆగ్రహం



11లో

- మా హయాంలో బకాయిలు ముందుగా చెల్లిస్తామని వెల్లడి
- విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని విజ్ఞప్తి
- కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని నిలదీత
- వచ్చే ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలని ప్రశ్న



11లో

## విశాఖ నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరికి జైలు శిక్ష

- నిందితులకు ఐదేళ్ల 10 నెలల జైలు విధించిన ఎన్ఐఏ కోర్టు
- విశాఖ వాసి కొండబాబు, హిమాచల్ ప్రదేశ్ వాసి సోమల్‌కు శిక్ష
- పాకిస్థాన్ గూఢచార సంస్థలకు సమాచారం లీక్ చేశారన్న ఆరోపణలు
- ఫేస్‌బుక్ ద్వారా పరిచయం, డబ్బు తీసుకుని సమాచారం చేరవేత
- ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురికి శిక్ష పడిందని తెలిపిన ఎన్ఐఏ

## శబరిమలలో రసాయన కుంకుమపై నిషేధం

కేరళ హైకోర్టు కీలక ఆదేశాలు

- పంబ, సన్నిధానంలో రసాయన కుంకుమ అమ్మొద్దు.. దేవస్వంబోర్డుకు హైకోర్టు ఆదేశం
- పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా ఈ కీలక నిర్ణయం
- పంబ, సన్నిధానంలో షాంపూ ప్యాకెట్ల అమ్మకాలపైనా నిషేధం
- నవంబర్ 17 నుంచి మండల-మకరవిళక్కు సీజన్



11లో



## రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు.. బండి సంజయ్‌పై ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

- పీసీసీ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఈసీకి ఫిర్యాదు
- బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- నిన్న జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి సంజయ్

హైదరాబాద్, నవంబర్ 06 (భారత శక్తి):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ తరువాయి 11లో



11లో

## శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా...

- మహిళల ప్రపంచకప్ విజేత శ్రీచరణిపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు
- రూ. 2.5 కోట్ల నగదు, గ్రూప్-1 ఉద్యోగం, కడపలో ఇంటి స్థలం ప్రకటన
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో భేటీ అయిన శ్రీచరణి, మిథాలీ రాజ్
- గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన మంత్రులు, ఏసీఏ పెద్దలు
- నేడు కడపలో శ్రీచరణికి ఘన సన్మానం.. భారీ ర్యాలీకి ఏర్పాట్లు

## విదేశాల్లో బందీ అవుతున్న భారతీయ మేధస్సు

మామా...నేను వెళ్లిపోతున్నా అమెరికాకు.. అక్కడే నా ఫ్యూచర్ ఉంది.. ఇలా ఉత్సాహంగా ఎందరో యువకుల అంటుంటారు.. వారి కళ్ళల్లో కలలు, ఆశలు మెరుస్తున్నాయి. ఇండియాలో టాప్ ర్యాంక్ సాధించిన ఎందరో యువకులు ఈ ప్రపంచాన్ని జయించాలని తపన పడుతుంటారు.. . తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ పంపిస్తారు.. తమ కొడుకు విదేశాల్లో సెటిల్ అయితే చాలు.. అనే ఆశతో జీవిస్తుంటారు.. కానీ... ఆ ఆశల వెనక ఉన్న నిజాలు ఎవరూ చెప్పలేరు.. విదేశాల్లో ఉన్నవారికి ఎదురయ్యే మానసిక ఒత్తిడి, జాత్యహంకార దాడులు, ఆర్థిక ఇబ్బందులు, వీసా సమస్యలు, ఇంకా కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయ స్థితులు కూడా ఎదురవుతుంటాయి.. దీనంతటికీ కారణం మన ప్రభుత్వాలు కాదా..? ఎందరో మేధావులను తయారు చేస్తున్న మన విద్యా వ్యవస్థ ఆ మేధావులకు సరైన ఉపాధి కల్పించలేక పోతోంది.. ఇంతకంటే దురదృష్టకరం ఏముంటుంది..? విద్యా వ్యవస్థకు, ఉపాధి వ్యవస్థకు తగినంత నిధులు కేటాయించకపోతే అసలు ఈ రాజకీయాలెందుకు, ఈ ప్రభుత్వాలు ఎందుకు..? ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భారతదేశంలోని మేధస్సు ఖాళీ అయిపోయి.. కేవలం ఒక పనికిరాని వ్యవస్థగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.. దీనిపై ప్రభుత్వాలు కొంచమైనా ఆలోచించాలి..



12లో

# పీఓకే దిశగా అడుగులు పడుతున్నాయా..

దేశ విభజన సమయంలో అప్పటి కశ్మీర్ రాజు హరిసింగ్ తన రాజ్యాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసేందుకు పలు ప్రయత్నాల తర్వాత అంగీకరించారు. ఆ ప్రక్రియ సాంకేతికంగా పూర్తియింది. కాని వాస్తవ స్థితిని చూసినపుడు, కశ్మీర్‌లో కొంత భాగం పాకిస్థాన్ ఆక్రమణకు గురై ఇప్పటికీ వారి అధీనంలోనే ఉంది. ఈ భాగం, ఆ భాగం అని గాక మొత్తం కశ్మీర్ ప్రశ్నపై రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధాలలో ఏమీ తేలలేదు. భారత సైన్యం తూర్పు పాకిస్థాన్‌ను విడదీసి అక్కడి పాకిస్థాన్ సైన్యాన్ని పెద్ద సంఖ్యలో బందీగా పట్టుకున్నపుడు, పిఒకెను మనకు వదలుకున్నట్లయితేనే ఆ బందీలను వదలగలమనే షరతు విధించవలసిందనే అభిప్రాయం ఒకటుంది. ఎందుకైతేనేమి అది జరగలేదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం, కశ్మీర్ సరిహద్దు వివాద పరిష్కారంపై చర్చలు జరిగాయి గాని, పిఒకెను సైనికంగా స్వాధీన పరచుకోవడమనే అంశం అజెండా పైకి రాలేదు. నరేంద్ర మోడీ అధికారానికి వచ్చినప్పటి నుంచి పిఒకె స్వాధీనం ప్రస్తావనలు వస్తున్నాయి. ఎప్పటికైనా ఆ పని చేస్తామంటున్నారు. ఆయన నాయకత్వాన గత ప్రధాని వాజపేయికి మించి తీవ్ర జాతీయవాద వైఖరిని అవలంబిస్తున్నందున అటువంటి ప్రస్తావనలు సహజమనాలి. ఆ ధోరణికి అనుగుణంగానే ఆయన ప్రభుత్వం, కశ్మీర్ వివాదమంటూ అసలు ఏమీ లేదని, దానిపై పాకిస్థాన్‌తో చర్చించవలసింది కూడా ఏమీ లేదని, చర్చించటమంటూ ఉంటే వారు పిఒకెను మనకు వశపరచటం గురించి మాత్రమేనని అంటూ వస్తున్నది. అందుకు పొడిగింపుగా మాట్లాడుతూ, మనమే ఒక రోజు ఆ భూభాగాన్ని స్వాధీనపరచుకోగలమని చెప్తున్నది. దీనంతటిలోని సాంకేతికతలను అట్లుంచితే, ఆచరణకు సంబంధించిన ప్రశ్నలు కొన్నింటిని గమనించవలసి ఉంటుంది. ఆ విధమైన ఆక్రమణ సాధ్యమా అన్నది ఒక ప్రశ్న కాగా, ఒకవేళ ఆక్రమించినా దానిని అధీనంలో ఉంచుకుని నియంత్రించగలరా అన్నది మరొక ప్రశ్న. యుద్ధాలు, ఆక్రమణలు, నియంత్రణలు అనే మూడు కూడా ఆషామాషీ విషయాలు కావు. అందువల్ల ఆవేశంతోగాక జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంటుంది. మొదట యుద్ధం మాట చూస్తే, పాకిస్థాన్ కన్న ఇండియా చాలా శక్తివంతమైనదని వేరే చెప్పనక్కరలేదు. కాని ఇరువురికి అణ్వస్త్రాలు ఉండటం విస్మరించలేనిది. పాకిస్థాన్ 'న్యూక్లియర్ విధానం' ప్రకారం, తమ భూభాగానికి, భౌగోళిక సమగ్రతకు ముప్పు ఏర్పడినట్లయితే అణ్వస్త్రాలు ఉపయోగిస్తారు. ఆ పని నిజంగా జరుగుతుందా అనేది వేరే విషయం. కాని, జరగదని కూడా ఎవరూ హామీ ఇవ్వలేరు. ఒకసారి తూర్పు పాకిస్థాన్‌ను కోల్పోయిన తర్వాత, మరొక భూభాగాన్ని పోగొట్టుకునేందుకు సిద్ధపడటం తేలిక కాదు. అందువల్ల, పిఒకెను స్వాధీనపరచుకునే లక్షంతోనే యుద్ధమన్నది తేలిక కాదు. ఆ స్థాయి యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా జోక్యమన్నది సరేసరి. పిఒకె స్వాధీనం జరుగుతుందని వాదన కోసం ఒప్పుకుంటే, అపుడు నియంత్రణ ప్రశ్న ముందుకు వస్తుంది. స్వాధీనం తక్షణం జరిగేది కాగా, నియంత్రణ దీర్ఘకాలికం. అందులోని సాధకబాధకాలేమిటి? కశ్మీర్ లోయ భూభాగం 15 వేల చదరపు కిలోమీటర్లకు పైగా ఉంది. పిఒకె వైశాల్యం అంతకు రెట్టింపు కన్న ఎక్కువ. జనాభా ఇక్కడ సుమారు కోటీ 80 లక్షల కాగా, అక్కడ దాదాపు 55 లక్షలు. వీరంతా ముస్లింలే. ఇటు వైపు భూభాగం ఏ విధంగానైతే కొండలు, లోయలు, నదులతో సంక్లిష్టమైనదో, అటువైపుది బహుశా అంతకన్న సంక్లిష్టమైనది. ఇటువైపు గలవారికి మన పట్ల ప్రేమ, విధేయత అన్నవి లేవనుకుంటే, వారికీ లేవు. వీరు నిరసనలకు, తీవ్రవాద చర్యలకు పాల్పడుతున్నారనుకుంటే, అటువైపు వారు అందుకు తోడవుతారు. అటువైపు వారికి పాకిస్థాన్ పట్ల కొంత నిరసన ఉండవచ్చు. దాని అర్థం ఇండియాను ప్రేమిస్తున్నారని కాదు. వీరూవారు కలిస్తే కశ్మీరీ జాతి మొత్తంగా స్వతంత్ర భావనలు బలపడి, రెండు దేశాలతో సంబంధం లేని విధంగా స్వతంత్ర కశ్మీర్ ఆలోచనలు తలెత్తగల అవకాశం ఎంతైనా ఉంటుంది. రెండు కశ్మీర్‌లను ఆనుకుని ఉత్తరాన, పడమరన అఫ్ఘానిస్థాన్‌తోపాటు మధ్య ఆసియా ముస్లిం దేశాలు విస్తరించి ఉన్నాయి. వాటన్నింటా ఇస్లామిస్ట్ తీవ్రవాద సంస్థలున్నాయి. లోగడ ఒక దశలో ఆ సంస్థలు కొన్ని కశ్మీర్‌ను ఇండియా నుంచి విముక్తం చేయగలమని ప్రకటించి అక్కడి సంస్థలకు ఆయుధాలు, నిధులు, శిక్షణలు కూడా ఇచ్చాయి. మధ్య ఆసియాలోని ఇస్లామిస్ట్ తీవ్రవాదం కొన్ని దశాబ్దాలుగా అంతులేకుండా పెచ్చరిల్లుతూనే ఉంది. సమయానుసారంగా ఆ ధోరణులకు ఆ ప్రాంతపు దేశాలలోపాటు, తమ వ్యూహాత్మక క్రీడల కోసం అగ్రరాజ్యాలూ ప్రోత్సాహం ఇస్తూనే ఉన్నాయి ఇప్పటికే కశ్మీర్‌లో మన బలగాలు కొన్ని లక్షలు మోహరించి ఉన్నట్లు అంచనా. పిఒకె స్వాధీనం తర్వాత మరెన్ని మోహరింపులు అవసరం కావచ్చు? ఎంతకాలం? అట్లయినా పిఒకె శాశ్వతంగా భారతదేశంలో ఉండిపోగలదనే హామీ ఉంటుందా? కశ్మీర్ విషయమై నెహ్రూ తప్పు చేసారనేది. ఈ మాటను ప్రధాని మోడీ అక్టోబర్ 31న సర్దార్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఆయన 'ఐక్యతా విగ్రహం' వద్ద ప్రసంగిస్తూ మరో మారు అన్నారు. కశ్మీర్ సంస్థానం మొత్తాన్ని భారత్‌లో విలీనం చేయాలన్నది పటేల్ ఆకాంక్ష కాగా, అందుకు నెహ్రూ అడ్డుపడ్డారని ఆరోపించారు మోడీ. దేశ ప్రజలపై గాంధీజీ, నెహ్రూల ప్రభావం ఇప్పటికీ తగినంత ఉన్నందున, దానిని దెబ్బ తీస్తూపోతే ఆ మేరకు తమ ప్రభావం ఇంకా వ్యాపిస్తుందన్నది సంఘ్ పరివార్, బిజెపిల వ్యూహం. అందుకోసం ఆ ఇరువురిపై రకరకాలగా ఆరోపణలు, విమర్శలు తరచు చేస్తూ వస్తున్నారు. గాంధీజీపై విమర్శల పట్ల వ్యతిరేకత పెరుగుతుండటంలో ఆయనను పక్కన ఉంచి, నెహ్రూపై ఆరోపణలు పెంచుతున్నారు.

# అంతర్జాతీయ ఈవెంట్లతో మెరిసిపోనున్న విశాఖ

విశాఖపట్టణం, నవంబర్ 7,

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ ఇప్పుడు అంతర్జాతీయ ఈవెంట్లకు వేదికగా మారుతోంది. విశాఖ నగరం పలు కీలక అంశాలకు వేదికగా నిలుస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో జరగనున్న పలు వేడుకలకు ఆతిథ్యం ఇవ్వబోతోంది. దేశ విదేశాల నుంచి అంతర్జాతీయ ప్రముఖులు విశాఖ వస్తున్నారు. అందుకే నిఘా పెంచారు. పటిష్టమైన భద్రత వ్యవస్థను నెలకొల్పుతున్నారు. అదే సమయంలో వచ్చే అతిథులు మంత్ర ముగ్ధులయ్యేలా నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సిటీ బ్యూటీఫికేషన్ తో పాటుగా సరికొత్తగా నగరంలోని ప్రముఖ కూడళ్లను తీర్చిదిద్దుతున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ విభాగాలన్నీ పూర్తి స్థాయిలో పనులు చేయిస్తున్నాయి. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా కవన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో పెట్టుబడుదారుల సదస్సు జరగబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సమ్మిట్ ను నిర్వహిస్తోంది. ఆంధ్రాయూనివర్శిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్ లో జరగనున్న ఈ సదస్సు దేశంలోని ప్రముఖ వ్యాపార వేత్తలతో పాటుగా




అంతర్జాతీయ స్థాయి వ్యాపార దిగ్గజాలు, వాణిజ్య సంస్థలకు చెందిన ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యే అవకాశం ఉంది. దాదాపుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా సమ్మిట్ నిర్వహిస్తుండటంతో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు, నగర సుందరీకరణ పనలు చేపడుతున్నారు. నారా లోకేష్ స్వయంగా ఏర్పాట్లను చూసుకుంటున్నారు. భారత నావికాదళానికి అత్యంత కీలకమైన విశాఖ కేంద్రంగా ఉన్న తూర్పు నావికాదళం దేశ రక్షణకు సంబంధించిన ప్రతిష్టాత్మక వేడుకలను విశాఖలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2026 ఫిబ్రవరి 15 నుంచి 25 వరకు ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ ఆర్) జరగనుంది. పలు ప్రపంచ దేశాలకు చెందిన నావికాదళాలు ఈ వేడుకలకు హాజరై తమ నౌకాదళ అస్త్రాలు, ఆయుధ సంపత్తి శక్తి సామర్థ్యాలను ప్రదర్శించబోతున్నాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా హాజరుకానున్నారు. అలాగే మన నౌకాదళానికి చెందిన ఐఎన్ ఎస్ విక్రాంత్ జలాంతర్గామి నుంచి ఆయుధ సంపత్తిని రాష్ట్రపతి పరిశీలిస్తారు. మిలాన్ పేరిట నౌకాదళానికి చెందిన మరో కీలక వేడుకకు కూడా విశాఖ ఆతిథ్యం ఇవ్వబోతోంది. పలు దేశాలకు చెందిన నౌకాదళాలు, కోస్టు గార్డులు మిలాన్ వేడుకలకు హాజరుకానున్నాయి. సాగర తీరంలో తమ విన్యాసాలను ఈ మిలాన్ లో భాగంగా ప్రదర్శించబోతున్నాయి. సిటీ పరేడ్ అత్యంత ఆకర్షణగా నిలబోతోంది. అలాగే భారత నావికాదళం ఆధ్వర్యంలో పలు దేశాలకు నేవీ అధిపతులు సదస్సు కూడా జరగనుంది. పలు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకోవడం, పరస్పరం సమాచారం అందిపుచ్చుకోవడం, పకడ్బందీ భద్రతపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఇలా అంతర్జాతీయంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన సదస్సులకు విశాఖ వేదిక కావడంతో అంతర్జాతీయంగా పేరు మార్మోగనుంది.

# రాజకీయాలకు దూరంగా తమిళ సినిమాలకు దగ్గరగా...

విజయవాడ, నవంబర్ 7

ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ ముద్ర సంపాదించుకున్నారు మాజీ మంత్రి ఆర్కే రోజా. కానీ ఇటీవల ఏపీ రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు. తాడేపల్లి వైపు కూడా రావడం మానేశారు. సొంత నియోజకవర్గ నగరిలో అప్పుడప్పుడు హడావిడి చేస్తున్నారు. రికార్డింగ్ వీడియోలను మీడియాకు విడుదల చేసి ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు. అది కూడా ఏదో ఒక ప్రత్యేక సందర్భంలోనే. అయితే రాజకీయాలను క్రమేపి విడిచి పెట్టాలన్న ఆలోచనలో రోజా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తెలుగు నాట ఉండకుండా.. తమిళనాడులో సెటిలై పోవాలన్న ఆలోచనలో ఆమె ఉన్నట్లు సమాచారం. తమిళ సినీ పరిశ్రమలో ఇప్పుడు గట్టి అవకాశాల కోసం రోజా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి రోజా ఇటీవల మీడియాలో కూడా కనిపించడం లేదు. అయితే వైసిపి నాయకత్వం ఆమెను వద్దనుకుందా? లేకుంటే ఆమె బయటకు వెళ్లిపోయిందా అన్నది తెలియడం లేదు. ఎందుకంటే అప్పుడప్పుడు కూటమి ప్రభుత్వంపై రోజా విమర్శలు చేస్తూనే ఉన్నారు. అయితే రోజా లాంటి నేతలు ఉంటే తాము పార్టీలో ఉండలేమని కొంతమంది వైసీపీ సీనియర్లు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అందుకే వెనువెంటనే శ్యామలాన్ని తీసుకొచ్చి అధికార ప్రతినిధిని చేసినట్లు ప్రచారం సాగుతోంది. కేవలం రోజాకు మాత్రం అవసరమైన సమయంలో కంటెంట్ పంపించి మాట్లాడిస్తున్నట్లు సమాచారం. అయితే పొమ్మనలేక ఆమెను పొగ పెట్టినట్లు వైసిపి వర్గాల్లో ప్రచారం సాగుతోంది. రోజా సైతం ఈ సమీక్షలకు హాజరు కావడం లేదు. తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో కూడా పెద్దగా కనిపించడం లేదుతెలుగు చిత్ర పరిశ్రమతో పాటు బుల్లితెరపై ఒక వెలుగు వెలిగారు రోజా. కానీ రాజకీయాల్లో దూకుడు తనం ప్రదర్శించి హుందాతనాన్ని పోగొట్టుకున్నారు. దాని పర్యవసానాలు ఇప్పుడు అనుభవిస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో సరైన అవకాశాలు దక్కడం లేదు. అందుకే తమిళ చిత్ర పరిశ్రమపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తాజాగా లెనిన్ పాండియన్ అనే సినిమాలో రోజా



నటిస్తున్నట్లు సమాచారం. అందులో వృద్ధురాలిగా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్ర దక్కినట్లు తెలుస్తోంది. ఆ పాత్ర సక్సెస్ అయితే ఆమెకు మరిన్ని అవకాశాలు వచ్చే పరిస్థితి ఉంది. హీరోయిన్గా తమిళనాడులో ఒక ఊపు ఊపారు రోజా. కానీ తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు రాజకీయాల్లో ప్రవేశించి రాణించారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో ఉంటే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని ఆమె గుర్తించినట్లు సమాచారం. ఆమె వల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్న వారు కూడా ఉన్నారు. అందుకే సొంత పార్టీలో ప్రత్యర్థులను ఎదుర్కోలేక.. కూటమి దూకుడు తట్టుకోలేక ఏపీ రాజకీయాలను విడిచి పెడుతున్నట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం రోజా విషయంలో దూకుడుగా ఉన్నట్లు ప్రచారం సాగింది. వైసిపి హయాంలో ఆమె క్రీడల శాఖ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీగా అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం ఆరోపణ. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విజిలెన్స్ విచారణ సాగింది. ఆ విచారణ నివేదిక ప్రభుత్వానికి వచ్చింది. రోజా అరెస్టు ఖాయమని ప్రచారం సాగింది. అది మొదలు రోజా ఏపీలో కనిపించకుండా మానేశారు. ఆపై తమిళ చిత్ర పరిశ్రమలో అవకాశాలు దక్కుతుండడంతో.. ఇక రాజకీయాలకు రోజా దూరమవుతారని ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

## గ్రామ సచివాలయాలు కాదు ఇక విజన్ యూనిట్స్

విజయవాడ, నవంబర్ 7,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు గ్రామ సచివాలయాల పేరును 'విజన్ యూనిట్స్'గా మారుస్తున్నట్లుగా ప్రకటించారు. ఇక నుంచి ఈ యూనిట్లు ప్రజలకు సేవలు సమర్థవంతంగా అందించే కేంద్రాలుగా రూపొందుతాయని ప్రకటించారు. రాష్ట్రంలోని 13,326 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. ఈ మార్పు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా వచ్చిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047'కు అనుగుణంగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. అమరావతిలో డేటా డ్రివెన్ గవర్నెన్స్ పై జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. గ్రామ సచివాలయాలను మరింత ఎఫెక్టివ్‌గా మార్చాల్సి ఉందని.. చంద్రబాబు భావిస్తున్నారు. ఇక నుంచి వీటిని 'విజన్ యూనిట్స్'గా పిలుస్తామని.. ఇవి ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా మాత్రమే కాకుండా, గ్రామీణ వికాసానికి విజనరీ ప్లాన్‌లు రూపొందించే యూనిట్లుగా పనిచేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను జగన్ సీఎంగా ఉన్నప్పుడు తీసుకు వచ్చారు. ప్రతి రెండు వేల మందికి ఓ సచివాలయాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, పట్టణాల్లో వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. వాటిలో ఒక్కో దాంట్లో పదమూడు మంది సిబ్బందిని నియమించారు. పంచాయతీ కార్యాలయాలు చేయాల్సిన పనులన్నీ గ్రామ, వార్డు సచివాలయాలు చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో సిబ్బందికి పని ఉండటం కష్టమయింది. నియామకాలపైనా ఎన్నో వివాదాలు వచ్చాయి. ప్రభుత్వం మారిన తరవాత సచివాలయ ఉద్యోగుల్ని ఎక్కువగా ఎలా ఉపయోగించుకోవాలన్నదానిపై కసరత్తు జరిపారు. వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. కొంత మందితో పెన్షన్లు పంపిణీ చేయిస్తున్నారు. మిగిలిన వారికి కొత్త బాధ్యతలు అప్పగించాలని.. మొత్తం వ్యవస్థను సంస్కరించాలని నిర్ణయించారు. అందుకే విజన్ యూనిట్స్ గా మార్చాలని డిసైడయ్యారు.

# లూలూ గ్రూప్ పై ప్రేమ ఎందుకో...

విజయవాడ, నవంబర్ 7

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లూలూ గ్రూప్‌కు విశాఖపట్నం, విజయవాడలో ప్రధాన భూములు లీజ్‌పై అలాట్ చేయడం వెనుక భారీ సబ్సిడీలు, రివర్షన్ క్లాజ్‌లు లేకుండా లీజ్‌లు ఇవ్వడం వంటి నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఇటీవలే అహ్మదాబాద్‌లో 519 కోట్ల రూపాయలకు 16 ఎకరాలు కొన్న




లూలూ ఇంటర్నేషనల్ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఏపీలో మాత్రం ప్రభుత్వ భూములను 'సబ్సిడీ' రూపంలో తక్కువ రేట్‌లో తీసుకుంటూ, విలువైన ఆస్తులను కార్పొరేట్ లాభాలకు మార్చుకుంటోంది. అహ్మదాబాద్‌లోని చంద్ఖేడా ప్రాంతంలో లూలూ గ్రూప్ 16.35 ఎకరాల ప్రధాన భూమిని 519.41 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. ఈ డీల్ అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో జరిగింది, ఇక్కడ లూలూ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెట్ రేట్‌లో పూర్తి చెల్లింపు చేసి, రికార్డు స్థాయి 31.16 కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ చెల్లించింది. ఈ భూమిపై మెగా మాల్ నిర్మాణం ప్రణాళికలో ఉంది, ఇది గుజరాత్‌లోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఊపునిస్తోంది. ఈ డీల్ ఏపీలో జరుగుతున్న అలాట్‌మెంట్‌లతో పోల్చితే పూర్తి భిన్నంగా ఉంది. అహ్మదాబాద్‌లో ప్రభుత్వ సబ్సిడీలు లేకుండా, పూర్తి మార్కెట్ విలువతో కొనుగోలు చేసిన లూలూ, ఏపీలో మాత్రం ప్రభుత్వ భూములను తక్కువ రేట్‌లో లీజ్‌పై తీసుకుని, "సబ్సిడీ"లా మార్చుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 జులైలో జారీ చేసిన ఊా 137 ,,,, ఊా 45 ప్రకారం, విశాఖపట్నంలో 13.74 ఎకరాలు, విజయవాడలో 4.15 ఎకరాలు ఆర్టీసీ భూములను లూలూ గ్రూప్‌కు లీజ్‌పై అలాట్ చేసింది. విశాఖలో భూములు హార్బర్ పార్క్ సమీపంలో, బీచ్ వద్ద ఉన్న ప్రధాన ప్రదేశాల్లో ఉన్నాయి. విలువ సుమారు 2,000 కోట్ల రూపాయలు ఉంటుంది. ఆంధ్రా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2024-29 ప్రకారం, 65 సంవత్సరాల లీజ్ (మరో 33 సంవత్సరాలు పొడిగించుకోవచ్చు) ఇచ్చారు, కానీ రివర్షన్ క్లాజ్ (ప్రాజెక్ట్ ఫెయిల్ అయితే భూమి తిరిగి ప్రభుత్వానికి) లేకపోవడం, తక్కువ రేట్ లో ఇవ్వడం వంటి అంశాలు వివాదానికి కారణమయ్యాయి. విజయవాడలో మాల్ ప్రాజెక్టుకు 1,222 కోట్ల పెట్టుబడి ప్రకటించినప్పటికీ, భూమి అలాట్‌మెంట్‌లో పారదర్శకత లేకపోవడం వల్ల ప్రజలు, రైతు సంఘాలు నిరసనలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు 10,000 ఉద్యోగాలు సృష్టిస్తాయని ప్రభుత్వం చెప్పినా ఆ ఉద్యోగాలు ఎవరికిస్తారన్నదానిపైనా విమర్శలు ఉన్నాయి. వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు ఈ ల్యాండ్ అలాట్‌మెంట్ ను వ్యతిరేకిస్తున్నాయి. విజయవాడ భూమిని ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్లు ఊా 137ను వ్యతిరేకిస్తూ, భూములు మాల్‌లకు మార్చడం వల్ల పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ బలహీనపడుతుందని హెచ్చరించాయి. సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్లు విజగ్‌లో 14 ఎకరాల ప్రైమ్ ల్యాండ్‌ను ఉచితంగా ఇవ్వడాన్ని "ప్రభుత్వ అనైతికత"గా అభివర్ణించాయి. "లూలూ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బూస్ట్ ఇస్తాయి" అని ప్రభుత్వం వాదిస్తోంది. అహ్మదాబాద్‌లో మార్కెట్ రేట్‌లో పెట్టుబడి చేసిన లూలూ, ఏపీలో సబ్సిడీలతో భూములు తీసుకోవడం వల్ల "డబుల్ స్టాండర్డ్" ఆరోపణలు ఎదుర్కొంటోంది. వైసీపీ, సీపీఎలులు రద్దు డిమాండ్ చేస్తుంటే,టీడీపీ ప్రభుత్వం "ఉద్యోగాలు, పెట్టుబడి"ని హైలైట్ చేస్తోంది. పరిశ్రమలకు అంటే సరే..కానీ మాల్స్ కు కూడా భూమిని ఎందుకు సబ్సిడీకి ఇవ్వాలన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇప్పుడు బడా కంపెనీలు విశాఖకు వస్తున్నందున.. ఆ భూమిని వేలం వేస్తే.. కంపెనీలు కొనుగోలు చేసి పెద్ద మాల్స్ నిర్మిస్తాయని అంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటికి సమాధానం చెప్పకపోతే.. లూలుతో కుమ్మక్కయ్యారని ప్రజలు అనుకునే అవకాశం ఉంది.

# రాయలసీమలో రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు

తిరుపతి, నవంబర్ 7,

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ సిద్ధమైంది. పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టనుంది. త్వరలో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సమావేశంలో ఈ మేరకు ప్రభుత్వం, కంపెనీ మధ్య అవగాహన ఒప్పంద కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 77 వేల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా.ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి రానుంది.




రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో.. రూ.22,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా 7000 మందికి, పరోక్షంగా 70 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని అంచనా. కాగా, విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాల్లో.. 1,750 మెగావాట్ల సోలార్/ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ , సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టెండర్లలో భాగంగా ఎస్ఏఈఎల్ ఈ ప్రాజెక్టులు చేపడుతోంది. పరిశ్రమలు, డేటా సెంటర్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం లక్ష్యంగా వీటిని నిర్మిస్తున్నారు. అంతేకాకుండా 200 మెగావాట్ల బయోమాస్ ప్రాజెక్టులు చేపడుతున్నారు. అందులో భాగంగా 25 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పలు బయోమాస్ ప్లాంట్లను నిర్మిస్తారు. వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.అంతేకాకుండా, రూ. 3000 కోట్లతో డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవకాశాలు వినియోగించుకోవచ్చు. మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను, ఎగుమతులను బలోపేతం చేసేందుకు రూ.4000 కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు. కాగా, తమ కంపెనీ ఇప్పటికే ఏపీలో రూ. 3,200 కోట్ల పెట్టుబడులు చేసినట్లు ఎస్ఏఈఎల్ తెలిపింది. 9 నెలల్లో 600 మెగావాట్ల సామర్థ్యాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపింది.కాగా, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ ఏర్పాటు, గ్రీన్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ అభివృద్ధి చేసేందుకు రూ.20 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇటీవల హిందూజా గ్రూప్ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే.తర్వాత శుద్ధ ఇంధనం (క్లీన్ ఎనర్జీ) రంగంలో ఏపీకి భారీ పెట్టుబడులు వచ్చాయి. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఈసీ) రూ.7,500 కోట్ల నిధులు మంజూరు చేసింది. మొత్తం రూ.9,910 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. అందులో భాగంగా 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తితో.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాగా, ఇప్పటివరకు ఒక ప్రైవేట్ ప్రాజెక్టుకు ఆర్ఈసీ.. ఇంత భారీ మొత్తంలో నిధులు ఇవ్వడం ఇదే మొదటిసారి అని అధికార వర్గాలు వెల్లడించాయి.

# పాదయాత్రకు సిద్ధమౌతున్న బోడె రామచంద్ర యాదవ్

తిరుపతి, శ్రీకాకుళం, నవంబర్ 7,

ఏపీలో ప్రతిపక్ష పార్టీ లేదు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంతో అసెంబ్లీకి హాజరు కావడం లేదు జగన్మోహన్ రెడ్డి. వారంలో నాలుగు రోజులు పాటు బెంగళూరులో.. మూడు రోజులపాటు తాడేపల్లి కి వచ్చి వెళ్తున్నారు జగన్మోహన్ రెడ్డి. మధ్య మధ్యలో కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు భరోసా ఇచ్చేవారు కరువయ్యారు. మొన్న తుఫాన్ వెళ్లిపోయిన వారం రోజుల తర్వాత బాధితులను పరామర్శించడం విమర్శలకు గురిచేసింది. జగన్మోహన్ రెడ్డి తీరు ఇలా ఉంటే మిగతా రాజకీయ పక్షాల పనితీరు కూడా అలానే ఉంది. రాజకీయ విమర్శలు చేయడంలో దూకుడు ప్రదర్శించే కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల.. ఇప్పుడు మాత్రం కనిపించకుండా మానేశారు. ప్రజలు నమన్యల్లో ఉంటే కనీసం పరామర్శించిన దాఖలాలు లేవు.



వామపక్షాల ది అదే పరిస్థితి. ఇటువంటి తరుణంలో ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు సిద్ధపడుతున్నారు బోడె రామచంద్ర యాదవ్. భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు. ఏపీ ప్రజల్లో పట్టు పెంచుకునేందుకు ఆయన కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.బోడె రామచంద్ర యాదవ్ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో సుపరిచితమైన పేరు. అయితే కోస్తాతో పాటు రాయలసీమలో ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ గోదావరి తో పాటు ఉత్తరాంధ్రలో సైతం తన పేరు మార్మోగేలా చూడాలని చూస్తున్నారు. భవిష్యత్తు రాజకీయాలను అంచనా వేసుకుని అడుగులు వేస్తున్నారు. 2024 ఎన్నికల కు ముందు గ్రాండ్ గా తన పార్టీని ప్రారంభించారు. కేవలం తన సొంత నియోజకవర్గ పుంగనూరులో పట్టు కోసం తపించిన ఆయన బీసీ నినాదంతో బీసీవై పార్టీని ఏర్పాటు చేశారు. ముందుగా అదో పార్టీ ఉందని గుర్తించుకునేలా చేశారు. ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లి తనను గుర్తించాలని కోరుకున్నారు.కాశీ బుగ్గ తొక్కిసలాట ఘటనకు సంబంధించి బాధితులను ఇటీవల రామచంద్ర యాదవ్ పరామర్శించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తు రాజకీయాలు చేసేందుకు రామచంద్ర యాదవ్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసేందుకు సిద్ధపడినట్లు సమాచారం. తద్వారా బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీగా బీసీవై పార్టీని తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. అదే సమయంలో ఏపీలో కూటమికి ధీటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడక పోవడానికి కూడా గుర్తించారు. అందుకే జగన్ కంటే ప్రజల్లోకి ముందుగా వెళ్లి వారికి దగ్గర ఏ ప్రయత్నం చేస్తున్నారన్నమాట. మరి ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# రీసెర్చి కోసం లక్ష కోట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 7,

భారత దేశంలో అతిపెద్ద లోపం రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్. 75 ఏళ్ల దేశాన్ని పాలించిన పాలకులు దీనిపై పెద్దగా దృష్టి పెట్టలేదు.. పరిశోధనల్లో 90 శాతం విఫలం అవుతాయి. దీంతో పెట్టుబడి వృథా అన్న భావనతో డబ్బులు కర్చు చేయలేదు. కానీ అమెరికా, యూరప్ వంటి దేశాలు పరిశోధనలపై ఎక్కువ దృష్టి పెట్టాయి. దీంతో ఇప్పుడు లక్షల కోట్లు సంపాదిస్తున్నాయి. మన దేశంలో పరిశోధనలకు అవకాశం లేకపోవడంతో భారత ప్రతిభ విదేశాలకు వెళ్తోంది. అమెరికా, చైనా లాంటి దేశాలు ప్రభుత్వ సహకారంతో పరిశోధనలను లాభదాయక వ్యాపారాలుగా మార్చుకున్నాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్, టెస్లా వంటి విజయవంతమైన సంస్థలు అన్నీ పరిశోధన ప్రాజెక్టుల నుంచే పుట్టాయి.దేశంలో పరిశోధన వాతావరణాన్ని సమూలంగా మార్చేందుకు ప్రధాని నరేంద్రమోదీ చారిత్రాత్మకంగా లక్ష కోట్ల రూపాయల కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నిధులు ప్రైవేటు, ప్రభుత్వ, విద్యాసంస్థల మధ్య సాంకేతిక భాగస్వామ్యానికి మద్దతు ఇస్తాయి. దీని ద్వారా స్వదేశీ ఇన్నోవేషన్‌కి ఆర్థిక రక్షణ లభిస్తుంది.

అత్యాధునిక పరిశోధనలకు అవరోధాలు తగ్గితే దేశీయ ప్రతిభ తిరిగి భారత్‌లోనే అవకాశాలు కల్పించుకుంటుంది. ఈ నిర్ణయం శాస్త్రవేత్తల వలస సమస్యను తగ్గించేందుకు ముందడుగుగా భావించవచ్చు. అందులో భాగంగా విద్యా సంస్థల్లో పరిశోధనా హబ్‌లు, ప్రైవేటు కంపెనీలకు పన్ను రాయితీలు లాంటి చర్యలు ప్రోత్సాహకంగా ఉంటాయి.పరిశోధనల్లో పెట్టుబడులు పెట్టడం తక్షణ ఫలితాలను ఇవ్వదు. పది ప్రాజెక్టుల్లో ఒకటి లేదా రెండు మాత్రమే విజయవంతం అవుతాయి. అయినప్పటికీ దీర్ఘకాల దృష్టితో ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడం ఆర్థిక సార్వభౌమత్వానికి పునాది వేస్తుంది. మోదీ ప్రభుత్వం ఈ దిశలో చూపిన ధైర్యం భవిష్యత్ భారత్ టెక్నాలజీ శక్తిని నిర్ణయించవచ్చు.రాబోయే పదేళ్లలో ఈ లక్ష కోట్ల రూపాయల వ్యూహం స్థిరంగా అమలైతే భారత్ పరిశోధనా రంగంలో ప్రపంచ పటంలో నాయకత్వం సాధించే అవకాశం ఉంది. "ఇన్నోవేషన్ భారత్" అనే కొత్త భావనకు ఇది ఆద్యాయం అవుతుంది.

# 25 లక్షలకుపైగా ఇళ్లకు కుళాయి కనెక్షన్లు

శ్రీకాకుళం, నవంబర్ 7,

ఏపీలో తాగునీటి కష్టాలు తీరనున్నాయి. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు కేంద్రం చేపట్టిన జల్ జీవన్ మిషన్‌లో ఆగిపోయిన పనులను పూర్తి చేసేందుకు.. కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా జాతీయ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు నుంచి రూ. 10వేల కోట్ల రుణం తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ విషయంపై బ్యాంకు అధికారులతో ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరిపారు. దీంతో రుణం



ఇచ్చేందుకు బ్యాంకు అంగీకరించింది. లోన్ మొత్తాన్ని మూడు విడతల్లో విడుదల చేస్తామని బ్యాంకు ప్రాథమికంగా తెలిపింది. అయితే ఈ రుణానికి సంబంధించిన ప్రతిపాదనలు బ్యాంకు టెక్నికల్ ఫీజిబిలిటీ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. ఆ కమిటీ ఆమోదిస్తే.. ఈ నెల చివర్లో లోన్ మంజూరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.తాగునీటి కుళాయి కనెక్షన్ ప్రాజెక్టు డీపీఆర్‌కు ఆమోదం లభించిన తర్వాతే ఈ నిధులు మంజూరు కానున్నాయి. ప్రజలకు మంచినీరు సరఫరా చేసేందుకు గత ప్రభుత్వంలో బోరు బావుల నుంచి నీరు సేకరించేవారు. అయితే వేసవిలో భూగర్భజలాలు అడుగంటినప్పుడు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కూటమి ప్రభుత్వం గుర్తించింది. అందుకే ప్రణాళికలు మార్చి.. నదులు, జలాశయాల నుంచి నీరు సేకరించేలా.. వాటిని కుళాయిల ద్వారా ప్రజలకు రక్షిత మంచినీరు ఏడాది పొడవునా అందించేలా రూ.84,500 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారుచేయించింది. ఈ డీపీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభిస్తేనే ఎన్ఏబీఎఫ్ఐడీ రుణం మంజూరు చేస్తుంది.జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా... కేంద్ర ప్రభుత్వం మొదట ఆమోదించిన రూ.27వేల కోట్ల ప్రాజెక్టును పూర్తి చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. రాష్ట్ర వాటా నిధులు సరిగా కేటాయించలేదని.. 2019–24 మధ్య రూ. 4 వేల కోట్లకు మించి వినియోగించుకోలేదని ఆరోపించింది. పనులు కూడా అరకొరగా చేపట్టిన కారణంగా.. తాగునీటి సరఫరా చేయలేకపోయిందని చెబుతోంది. ఈ నేపథ్యంలో పెండింగ్ పనులను తాము పూర్తి చేయడంపై దృష్టి సారించామని వెల్లడించింది. అందులో భాగంగా పెండింగ్‌లో ఉన్న రూ. 23 వేల కోట్ల విలువైన పనులు పూర్తిచేసి ఇంటింటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వాలన్న కేంద్రప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపింది.మొత్తం రూ. 23 వేల కోట్లలో... రుణం ద్వారా రూ. 10 వేల కోట్లు ఏపీ ప్రభుత్వం తమ వాటా కింద సమకూర్చుతోంది. మిగతా రూ. 13 వేల కోట్లు కేంద్రం ఇవ్వనుంది. పెండింగ్ పనులను వచ్చే రెండు, మూడేళ్లలో పూర్తిచేసి.. 25 లక్షలకుపైగా ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీకాకుళం, అనకాపల్లి, పల్నాడు, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, విజయనగరం, కర్నూలు, అనంతపురం వంటి వెనుకబడిన జిల్లాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది.

# గాంధీ ఆసుపత్రిని పరిశీలించిన రాష్ట్ర మానవ హక్కుల సంఘం

సికింద్రాబాద్‌రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్ షమీం అక్తర్ నేతృత్వంలోని సభ్యుల బృందం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిని పరిశీలించారు. గాంధీ ఆసుపత్రిలోని అత్యవసర విభాగంతో పాటు పీడియాట్రిక్, ఐసీయూ, ఎన్ ఐసీయూ,పలు వార్డులలో తిరుగుతూ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలతో పాటు వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా షమీం అక్తర్ మాట్లాడుతూ గాంధీ ఆసుపత్రిని సందర్శించడం సంతోషంగా ఉందని అన్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అధునాతన పరిజ్ఞానంతో కూడిన వైద్యాన్ని అందజేస్తూ నిపుణులైన వైద్యులతో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ గొప్ప విజయాలను అందుకోవడం పట్ల ప్రశంసలు కురిపించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగుల తో పాటు ప్రతిరోజు వందలాదిమంది రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నందుకు గాంధీ ఆసుపత్రి యంత్రాంగాన్ని అభినందించారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలను అందిస్తూ స్వాంతన చేకూర్చడంలో గాంధీ ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది రోగులు ఆసుపత్రికి వస్తున్న నేపథ్యంలో వారికి వైద్యంతో పాటు ఇతర సదుపాయాలు కల్పించే క్రమంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్న తీరును గమనించాలని అన్నారు.

# రెండేళ్ల పాదయాత్ర జగన్‌కు గేమ్ ఛేంజర్ అవుతుందా



విజయవాడ నవంబర్ 7,

పాదయాత్ర.. ఈ పేరు చెబితే ముందుగా గుర్తుకొచ్చేది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపి 2004లో అధికారంలోకి తీసుకొచ్చింది రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర. ఏపీలోనే కాదు జాతీయస్థాయిలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అది మొదలు పాదయాత్రకు ఎనలేని ప్రాధాన్యం పెరిగింది. అదే స్ఫూర్తితో పాదయాత్ర చేసి 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. అటు తర్వాత 2017లో పాదయాత్ర చేసి ఏపీలో ఘనవిజయం సాధించారు జగన్మోహన్ రెడ్డి. 2023లో పాదయాత్ర చేసి ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు నారా లోకేష్. అంటే ఇప్పటివరకు ఒకేసారి పాదయాత్ర చేసిన వారు ఉన్నారు. అయితే ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న జగన్మోహన్ రెడ్డి.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు పాదయాత్ర చేస్తారని తెలుస్తోంది. 2027, 2028 లో పాదయాత్ర ద్వారా ప్రజల్లోనే ఉండి.. 2029లో అధికారంలోకి రావాలని ప్రణాళిక వేసుకున్నారు.అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డిపాదయాత్ర చేస్తే ఏమవుతుంది? అధికారానికి దగ్గర కాగలరా? కూటమిని అధికారం నుంచి దూరం చేయగలరా? అంటే మాత్రం మిశ్రమ స్పందన వస్తుంది. ఎందుకంటే కూటమి అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతుంది. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది ప్రభుత్వం. ఒకవైపు పథకాలు అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధిని చేసి చూపిస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోంది. పోలవరం నిర్మాణం ఆగలేదు. మరోవైపు ఏపీకి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం ఏపీకి వస్తున్నాయి. ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో పాదయాత్ర చేయడం అనేది ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సిన విషయం. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి 2019 నుంచి 2024 వరకు ఈ రాష్ట్రాన్ని పాలించారు. ఆయన పాలన బాగా లేదని చెప్పి ప్రజలు ఆయనను అధికారం నుంచి దూరం చేశారు. ఇప్పుడు ప్రజల్లో సంతృప్తి ఉన్న తరుణంలో వారి మధ్యకు వస్తే ఎలాంటి స్పందన వస్తుందో అన్నది తెలుసుకుంటే మంచిది.సంక్షేమ పథకాలను అమలు చేయలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ వచ్చింది. కానీ సంక్షేమ బాట పట్టారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి మాదిరిగానే రైతు భరోసా ఇచ్చారు.. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. ఆటో డ్రైవర్లకు భృతి అందించారు. మత్స్యకారులకు భృతి అందించారు. పోలవరం నిర్వాసితులకు నిధులు మంజూరు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే జగన్మోహన్ రెడ్డితో సమానంగా సంక్షేమ పథకాలను అమలు చేశారు. అదే సమయంలో అభివృద్ధిని చేసి చూపించారు. అందుకే జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు వస్తే గతానికి భిన్నంగా ఉంటుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. 2017లో తొలిసారిగా పాదయాత్ర చేశారు జగన్మోహన్ రెడ్డి. అప్పటికి ఆయన ప్రతిపక్ష నేత. 67 సీట్లతో బలంగా ఉన్న నాయకుడు. ఆ పై తండ్రి మరణంతో విపరీతమైన చరిష్మ సొంతం చేసుకున్న వారసుడు. పైగా ఒక్క అవకాశం అన్న నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్లిన సమయం. సరిగ్గా అటువంటి సమయంలోనే పాదయాత్ర చేసి ప్రజలతో మమేకం కాగలిగారు. అయితే ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చారు. కానీ మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన పాలన అందించలేదు. పైగా రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలో నెట్టారన్న ఆరోపణ ఆయనపై ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలు అంటూ ప్రజల్లోకి వస్తే ఆయనకు ప్రజల మద్దతు లభిస్తుందా? అంటే లేదనే చెప్పాలి. అయితే 40 శాతం ఓటు బ్యాంకుతో బలమైన పార్టీగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఘోరమైన పరాజయం ఎదురయింది. ఎంతటి ఓటమిలో సైతం ఆ పార్టీకి జనాదరణ తగ్గలేదు. వారి కోసమైనా ఆయన పాదయాత్ర చేస్తారు. కానీ సామాన్య జనాలు మునుపటి మాదిరిగా మమేకమయ్యే ఛాన్స్ లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. చూడాలి ఆయన ఎలాంటి పాదయాత్ర చేస్తారో? ఎంతవరకు సక్సెస్ అవుతారో?

# వచ్చే ఏడాది ఇండియాకు వెళ్తా

న్యూయార్క్, నవంబర్ 7,

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై మరోసారి ప్రశంసల జల్లు కురిపించారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. మోదీ చాలా గొప్ప వ్యక్తి అని, తనకు మంచి స్నేహితుడని చెప్పారు. వచ్చే ఏడాది భారత్ పర్యటనకు వెళ్లనున్నారు. భారత్‌తో వాణిజ్య చర్చలు అద్భుతంగా సాగుతున్నాయన్న ట్రంప్.. ఇరు దేశాల చర్చలు త్వరలోనే కొలిక్కి వస్తాయన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించారు. ఆయనను గొప్ప వ్యక్తి, మంచి స్నేహితుడు అని అభివర్ణించారు. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసే ప్రయత్నాల్లో భాగంగా వచ్చే ఏడాది భారతదేశాన్ని సందర్శించవచ్చని కూడా ఆయన సూచించారు. వైట్ హౌస్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని మోదీతో తన చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని ట్రంప్ అన్నారు. భారతదేశం రష్యా నుండి కొనుగోలు చేయడం దాదాపుగా ఆపివేసిందని తెలిపారు.ఇదిలావుంటే, భారీ సుంకాలు విధించాలనే వాషింగ్టన్ నిర్ణయం తర్వాత, ఈ ఏడాది చివర్లో జరగనున్న క్వాడ్ సమ్మిట్ కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇకపై భారతదేశాన్ని సందర్శించే ఉద్దేశం లేదని ఆగస్టులో ది న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ట్రంప్ గతంలో తాను శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతానని ప్రధాని మోదీకి హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పుడు ఆయన తన ప్రణాళికలను మార్చుకున్నారని వెల్లడించింది. కాగా, భారతదేశం రష్యా చమురు కొనుగోళ్లపై అదనంగా 25 శాతం సహా 50 శాతం సుంకాలను విధించాలని వాషింగ్టన్ నిర్ణయం తీసుకున్న తరువాత, భారతదేశం, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల మధ్య ఈ వ్యాఖ్యలు వచ్చాయి.అమెరికా అంతటా ప్రజాదరణ పొందిన బరువు తగ్గించే ఔషధాల ధరను తగ్గించే లక్ష్యంతో కొత్త ఆవిష్కరణ తీసుకువచ్చింది. ఇందులో భాగంగా ఏర్పాటైన వైట్ హౌస్ ప్రెస్ మీటింగ్ సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రకటన సమయంలో ఒక కంపెనీ ప్రతినిధి స్పృహ కోల్పోవడంతో కార్యక్రమం కొద్దిసేపు ఆగిపోయింది. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ మాట్లాడుతూ, వైట్ హౌస్ మెడికల్ యూనిట్ వెంటనే స్పందించిందని, ఆ వ్యక్తి ఇప్పుడు బాగానే ఉన్నాడని అన్నారు.ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం మధ్య ఆంక్షలు, ఇంధన పరిమితుల ద్వారా రష్యాను ఆర్థికంగా ఒంటరిగా చేయడానికి ట్రంప్ చేస్తున్న విస్తృత ప్రయత్నానికి ఈ వ్యాఖ్యలు అనుగుణంగా ఉన్నాయి. నవంబర్ నెల ప్రారంభంలో, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్రంప్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ఒక ప్రకటన విడుదల చేసింది. దేశ ఇంధన వనరుల నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలు, వినియోగదారుల సంక్షేమంపై ఆధారపడి ఉన్నాయని పునరుద్ఘాటించింది.

# రహమత్ నగర్ లో ఎంపి ఈటల ప్రచారం

హైదరాబాద్ వంబర్ 7,

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ డివిజన్లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాదయాత్ర నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రహమత్ నగర్ లో వారం రోజులుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాను.

ఏ ఇంటికి వెళ్ళినా కూడా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలో ఆర్భాటం చేస్తున్నాయి. కానీ మేము మాత్రం బిజెపికి ఓటు వేస్తామని చెప్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన మాకు ఒరగబెట్టింది ఏమీ లేదు. కాంగ్రెస్ రెండేళ్లు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటున్నారు. ప్రజలు రెండు పార్టీల మీద చాలా కోపంగా ఉన్నారు. హంగులు ఆర్భాటాలు లేకున్నా బీజేపీకి ఓటు వేయాలని ప్రజలు భావిస్తున్నారు. గెలుపు బీజేపీదే నని అన్నారు..

## గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకున్న భారత ఉమెన్ క్రికెటర్ శ్రీ చరణి

గన్నవరం వంబర్ 7,

భారత ఉమెన్ క్రికెటర్ శ్రీ చరణి డిల్లీ నుంచి ఎయిర్ ఇండియా విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. గన్నవరం ఎయిర్పోర్ట్ లో శ్రీ చరణి కి పలువురు మంత్రులు, ఎం పి లు ఘన స్వాగతం పలికారు. పలు స్కూళ్లు,కాలేజీలు,అకాడమీల నుండి విద్యార్థులు ఎయిర్ పోర్టుకు తరలి వచ్చారు. శ్రీ చరణి గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి రోడ్డు మార్గాన అమరావతి కి వెళ్లారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన డీసీఎం

రంగారెడ్డి వంబర్ 7,

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు , డీసీఎం వాహనం ఢీకొన్నాయి. షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సును డీసీఎం వెనుక వైపు నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఘటనలో బస్సులోని ప్రయాణికులు స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

# సర్ 2.0 పై కొనసాగేనా

న్యూఢిల్లీ, నవంబర్ 7,

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ, ఓటర్ల జాబితాలను డిజిటల్ యుగానికి అనుగుణంగా మార్చే ప్రయత్నం. బిహార్లో చేపట్టిన ప్రక్రియ విజయవంతమైంది. లక్షల మంది ఫేక్ ఓటర్లు తొలగిపోయారు. దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఈసీఐ భావిస్తోంది. అయితే, ఇది రాజకీయ వివాదాలకు కారణమవుతోంది. దేశవ్యాప్తంగా ఫేక్ ఓటర్లను గుర్తించి తొలగించాలనే ఈ కార్యక్రమం, డెమోక్రటిక్ ప్రాసెస్ను బలోపేతం చేస్తుందని ఈసీఐ చెబుతుంటే, వ్యతిరేకవాదులు ఇది ఓటర్ల హక్కులను దెబ్బతీస్తుందని ఆరోపిస్తున్నారు. ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాలను విస్తృతంగా సమీక్షించి, అక్రమ ఎంట్రీలను తొలగించే ప్రక్రియ. దీని ద్వారా జన్మస్థలం, ఆధార్ వంటి డాక్యుమెంట్లను ధ్రువీకరించి, డూప్లికేట్లు, అన్వెరిఫైడ్ రికార్డులను ఇన్స్పెక్ట్ చేస్తారు. 2025లో రెండో దశలో 9 రాష్ట్రాలు (ఛత్తీస్గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్) మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలు (అండమాన్ ? నికోబార్, లక్షద్వీప్, పుదుచ్చేరి)లో మొదలైంది. మొత్తం 321 జిల్లాల్లో 1,850 అసెంబ్లీ సెగ్మెంట్లను కవర్ చేస్తూ, 10 లక్షల మంది అధికారులు పాల్గొంటారు. డిసెంబర్ 4 నాటికి పూర్తి అవుతుందని ఈసీఐ ప్రకటించింది. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను పెంచడానికి డిజిటల్ టూల్స్ను ఉపయోగిస్తుంది, కానీ దీని అమలులో రాజకీయ పక్షాల నుంచి వ్యతిరేకత వస్తోంది. బిహార్లో ఎస్ఐఆర్ విజయవంతమైంది. ఎస్ఐఆర్ తర్వాత 65 లక్షల మంది ఫేక్ ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. ఇందులో డూప్లికేట్లు, మర్గదార్శకాలు అక్రమ ఎంట్రీలు ఉన్నాయని చెబుతున్నారు. అయితే, ఈ ప్రక్రియ సుప్రీం కోర్టులో సవాల్ చేయబడింది. ఎందుకంటే 30 లక్షల మంది చట్టబద్ధ ఓటర్లు తొలగించబడ్డారని కాంగ్రెస్ వంటి పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇటీవలి విశ్లేషణలు, 14 లక్షల డూప్లికేట్లు, 1.32 కోట్లు కుటుంబాల మధ్య మిక్సప్లను తెలియజేస్తున్నాయి, ఇది ప్రక్రియలో లోపాలను సూచిస్తోంది. బిహార్ అనుభవం, ఎస్ఐఆర్ సామర్థ్యాన్ని చూపిస్తూనే, అమలు లోపాలు, రాజకీయ దుర్వినియోగాల అవకాశాలను కూడా హైలైట్ చేస్తోంది. ఓటర్ డేటా అసమతుల్యతలు పశ్చిమ బెంగాల్లో ఎక్కువ. అయినా అక్కడి అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ సర్ను వ్యతిరేకిస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో. ఆమె కోల్కతాలో పెద్ద ర్యాలీ నిర్వహించి, 'ఒక్క చట్టబద్ధ ఓటర్ తొలగిస్తే బీజేపీ పతనం తప్పదని హెచ్చరించారు. ఈసీఐ అధికారులు రాష్ట్ర సిబ్బందిని బెదిరిస్తున్నారని, ఇది ఎన్ఆర్సీ లాంటి వ్యవస్థగా మారవచ్చని ఆమె ఆరోపణలు చేశారు. డేటా విశ్లేషణల ప్రకారం, 2023 నుంచి జనాభా 13.8% పెరిగినప్పటికీ, ఓటర్ల సంఖ్య 61.6% పెరిగింది, ఇది 1.04 కోట్ల అదనపు ఓటర్ల అవకాశాన్ని సూచిస్తోంది. ఈసీఐ అసాధారణ పెరుగుదలను గుర్తించి, డేటా మ్యాపింగ్ పూర్తి చేసింది, కానీ టీఎంసీ పార్టీ ఇది రాజకీయ ఆయుధంగా మారవచ్చని భయపడుతోంది. ఈ వివాదం, ఓటర్ లిస్ట్ ఇన్ఫ్లేషన్ను ఎలా నియంత్రించాలో దేశానికి సవాలుగా మారింది. కేరళలోనూ తేడాలు ఉన్నాయి. రాష్ట్ర జనాభా 3.60 కోట్లు ఉండగా, ఆధార్ కార్డులు 4.09 కోట్లు ఉన్నాయి, అంటే 49 లక్షల అదనపు కార్డులు. ఇవి రేషన్ కార్డులతో లింక్ అయి, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్లో దుర్వినియోగానికి దారితీస్తున్నాయని విమర్శకులు చెబుతున్నారు. రాష్ట్రంలో 32 లక్షల బోగస్ రేషన్ కార్డులు ఉన్నాయని పాత అంచనాలు ఉన్నాయి, ఆధార్ లింకింగ్ ద్వారా చాలా తొలగించబడ్డాయి. వనరుల రక్షణ, సవాళ్లు సర్తోపాటు ఆధార్ ఆధారిత వెరిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా 5.8 కోట్ల ఫేక్ రేషన్ కార్డులు తొలగించబడ్డాయి, ఇది పీడీఎస్ వ్యవస్థను శుద్ధి చేసి, బ్లాక్ మార్కెట్ లీకేజీలను తగ్గించింది. సమతుల్య అమలు కోసం సూచనలు సర్ ప్రక్రియ భారత డెమోక్రసీకి అవసరమైన సంస్కరణ. ఎందుకంటే ఇది ఫేక్ ఎంట్రీలను తొలగించి, నిజమైన ఓటర్ల హక్కులను రక్షిస్తుంది. అయితే, బిహార్, బెంగాల్ వంటి ఉదాహరణలు చూపిస్తున్నట్టు, రాజకీయ జోక్యాలు, టెక్నికల్ లోపాలు దీన్ని సున్నితంగా మారుస్తున్నాయి. ఈసీఐకు స్వతంత్ర విమర్శకుల సలహాలు, డేటా ట్రాన్స్పరెన్సీ, రాష్ట్రాలతో సమన్వయం అవసరం

# నేడు అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )




అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రోగ లక్షణాల సూచిక పాత్రను ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ (ఇఎస్ఆర్), రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా (ఆర్ఎస్ఎన్ఎ), అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ (ఎసిఆర్) కలిసి సంయుక్తంగా 2012లో ఈ దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200లకు పైగా జాతీయ, ఇతర సంస్థలు ఈ అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. ఎక్స్-రేను కనుగొన్న రోజును పురస్కరించుకొని ఈ దినోత్సవం జరుపబడుతోంది. 2011లో ప్రారంభించిన యూరోపియన్ రేడియాలజీ దినోత్సవం, ఆ మరుసటి సంవత్సరం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవంగా మార్చబడింది. ఎక్స్-రే కిరణాలను కనుగొన్న విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ వర్ధంతి సందర్భంగా 2011, ఫిబ్రవరి 10న యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ ఆధ్వర్యంలో మొదటి, ఒకేఒక యూరోపియన్ రేడియాలజీ దినోత్సవం జరిగింది. ఆ దినోత్సవం విజయవంతం అవడంవల్ల దీనిని అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవంగా నిర్వహించడానికి యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ సంస్థ రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా, అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ సంస్థల సహకారం తీసుకుంది. ఈ దినోత్సవం రోంట్జెన్ వర్ధంతి రోజు నుండి అతను ఎక్స్-రే కనుగొన్న తేదీకి (నవంబరు 8) మార్చాలని కూడా నిర్ణయించారు. 2011, నవంబరు 28న చికాగోలో జరిగిన రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా వార్షిక సమావేశంలో మూడు వ్యవస్థాపక సంఘాలు నవంబరు 8వ తేదీని అధికారికంగా ధృవీకరించాయి. 1895, నవంబరు 8న విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ కాథోడ్ కిరణాలను పరిశోధించేటప్పుడు అనుకోకుండా ఎక్స్-రే కిరణాలను కనుగొనడంతో రేడియాలజీ వైద్య విభాగానికి పునాది పడింది. ఈ ఆవిష్కరణ రోగ లక్షణాల సూచికకు వివిధ పద్ధతులను చేర్చడానికి, ఆధునిక వైద్య అంశంగా స్థిరపడింది. ప్రపంచవ్యాప్తంగా రేడియోలాజికల్ సంస్థలు నిర్వహించే వేడుకలకోసం నవంబరు 8 తగిన రోజుగా ఎంపిక చేయబడింది.

==================

# ఒంటిచేత్తో నడిపిస్తున్న కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 7, (న్యూస్ పల్స్)

పదిహేనేళ్లకు పైగా ఎమ్మెల్యేగా.. పదేళ్లు మంత్రిగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా అనుభవం ఉన్న కల్వకుంట్ల తారకరామారావు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పార్టీ కార్యకలాపాలు, ప్రభుత్వంలో ఉన్నప్పుడు పరిపాలన.. తండ్రి కేసీఆర్ బాటలో తను నడుస్తూ, ఆయనకు చేదోడువాదోడుగా ముందుకు సాగిన కేటీఆర్ ప్రస్తుతం అన్ని బాధ్యతలను తనే నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే పలు ఎన్నికల బాధ్యతను విజయవంతంగా పూర్తిచేసిన కేటీఆర్, రాజకీయ ప్రస్థానంలో జూబ్లీహిల్స్ మరో మైలురాయిగా నిలువబోతుంది. జూబ్లీహిల్స్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం నల్లేరుపై నడకగానే ఉంది. ఈ ఉపఎన్నికల తీరు తెన్నులపై పలు సంస్థలు నిర్వహించిన సర్వే నివేదికలు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి. వాస్తవానికి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలిచేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జూబ్లీహిల్స్లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నా యి. ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగులుతుందని పలు సర్వేలు చెబుతు న్నాయి. అయితే జూబ్లీహిల్స్లో బీఆర్ఎస్ సాధించబోయే విజయానికి సంబంధించిన ఘనత.. ప్రచారాన్ని ముందుండి ఒంటిచేత్తో నడిపించిన కేటీఆర్కే దక్కుతుంది. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రభావం రాష్ట్రమంతటా వ్యాపించే అవకాశం లేకపోలేదు. తెలంగాణలోని అన్నివర్గాల్లో కేటీఆర్ పట్ల విశ్వాసం పెరుగుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలోని ఉన్నతాధికారులు మొదలుకుని అటు వ్యాపారులు, ప్రభుత్వ నిర్ణయాల బాధితులు కేటీఆర్ను కలిసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొందరు అధికారులు, వాణిజ్యవేత్తలు ఇప్పటికే ఆయనతో టచ్లో ఉన్నారు. కాంగ్రెస్పై అసంతృప్తి పెరుగుతున్నదని చెప్పడానికి ఈ పరిణామం నిదర్శ నంగా ఉందని పరిశీలకులు చెబుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేస్తున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మరింత పటిష్టంగా రంగంలోకి దిగారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయన పార్టీ కార్యకర్తల్లో ఉత్సా హాన్ని నింపుతున్నారు. కాంగ్రెస్ ప్రభు త్వ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అవినీతి, వాగ్దానాల అమలుపై విమర్శల బాణాలు ఎక్కుపెడుతూ బీఆర్ఎస్ వైపు ప్రజల దృష్టిని తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు పార్టీ అంతర్గతంగా కూడా కేటీఆర్ తన ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకున్నారు. మీడియా ద్వారా బీఆర్ఎస్ అజెం డాను మళ్లీ తెరపైకి తీసుకురావడం వంటి చర్యలు ఆయన దూకుడుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి. ఈ దూకుడులో భాగంగా పార్టీ పునరుద్ధరణ, పాలక పక్షంపై తీవ్ర విమర్శలు, కొత్త తరం నాయకత్వాన్ని ప్రోత్సహించడం, అభివృద్ధి, ఐటీ, ఇన్నోవేషన్ అం శాలపై మళ్లీ చర్చకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకుంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకుంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ ముఖచిత్రంగా నిలుస్తున్న కేటీఆర్ దూకుడు తెలంగాణ రాజకీ యాల్లో కొత్త చర్చకు దారితీస్తోంది. హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. వైద్యరంగం, విద్యా వ్యవస్థ, మిషన్ భాగీరథ, రైతుబంధు వంటి పథకాల అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ పునర్నిర్మాణంపై కేటీఆర్ ప్రధానంగా దృష్టి సారిం చారు. గ్రామస్థాయిలో యూత్ కమిటీలు, మండల స్థాయిలో కోఆర్డినేటర్లు, జిల్లా స్థాయిలో వర్కింగ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీలో శక్తివంతమైన మార్పులకు కేటీఆర్ శ్రీకారం చుడుతున్నారు. జిల్లాలవారీగా సమన్వయకర్తల నియామకాలు, యువతకు పెద్ద పీట, సోషల్ మీడియా టీంల బలోపేతం వంటి వ్యూహాత్మక అడుగుతు వేస్తున్నారు. కేసీఆర్ తరచూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోయినా కేటీఆర్ నాయకత్వం పార్టీని నూతన దిశలో నడిపే ప్రయత్నం చేస్తున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐటీ, పట్టణాభివృద్ధి మంత్రిగా పనిచేసిన సమయంలో హైదరాబాద్ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దిన నాయ కుడిగా కేటీఆర్కు గుర్తింపు ఉంది. ఇప్పుడు ఆ ఇమేజ్ను రాజకీయ పునరుద్ధరణలో ఆయుధంగా మార్చుకునే ప్రయత్నం

చేస్తున్నారు. ప్రజల్లో మళ్లీ పెరుగుతున్న ఆదరణ, పార్టీ పునర్నిర్మాణం వంటి పరిణామాలు కేటీఆర్ను తెలం గాణ రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మార్చే అవకాశం ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న కేటీఆర్ దూకుడు రాబో యే ఎన్నికల రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చనున్నది. పార్టీ పునర్మిర్మాణం తో ప్రభుత్వ విధానాలను కేటీఆర్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు. అవినీతి, నిర్వాహక లోపాలు, యువత నిరుద్యోగం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వా న్ని నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలోనే తెలం గాణ ప్రగతి సాధ్యమని ప్రజలకు పిలుపునిస్తున్నారు. అయితే ఈ పరిణామాలన్నీ భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ను కీలక స్థానంలో నిలబెట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ హవా రోజురోజుకూ పెరుగుతున్నది. అయితే ఇటీవల కాలంలో రాష్ట్రంలోని ఉన్నతాధికారు లు, వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు కేటీఆర్ను కలిసేందు కు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇది తీవ్ర చర్చనీయాంశమవుతు న్నది. అయితే ఈ విషయం బహిర్గ తం కాకపోయినా బీఆర్ఎస్ తిరిగి బలపడుతుంద న్న సంకేతంగా రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది. కేటీఆర్ ఐటీ, పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్న కాలంలో రూ పొందించిన పలు ప్రాజెక్టులు ప్రస్తుతం మళ్లీ చర్చలోకి వస్తున్నాయి. కొం తమంది సీనియర్ అధికారులు ఆయనను కలవడం ద్వారా హైదరా బాద్ మెట్రో విస్తరణ, టీఎస్ఐఐసీ ప్రాజెక్టులు, డిజిటల్ సిటీ విస్తరణ వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. వీటిని కేవలం పరి పాలనా సమావేశాలుగా

కాకుండా రాబో యే ఎన్నికల దిశగా వ్యూహాత్మక మంతనాలుగా విశ్లే షకులు అభిప్రా యపడు తున్నారు. ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్, ఇన్ఫ్రా రంగాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు కూడా కేటీఆర్ను కలుస్తున్నారు. వీరిలో కొందరు ఆయనకు గత బీఆర్ఎస్ పాలనలో పెట్టుబడి వాతావరణం బాగుండేదని, ప్రస్తుతం విధానా లపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది. ఇది కేటీఆర్ పట్ల వ్యాపార వర్గాల్లో మళ్లీ పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా భావిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్రంలోని ఆయా వర్గాలు ప్రభుత్వ నిర్ణయాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. ఈ విషయం లో కేటీఆర్ బాధితుల పక్షానా నిలబడి వారి సమస్యల పరిష్కారాని హామీ ఇస్తున్నారు. అందరికీ భవిష్యత్పై భరోసా కల్పిస్తున్నారు. అయితే ప్రస్తుతం కేటీఆర్ దూకుడు, ఈ భేటీలు, మీడియా చర్చలు చూస్తుంటే బీఆర్ఎస్ మళ్లీ పటిష్టంగా మారుతున్నదని స్పష్ట మవుతుంది. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయ సమీకరణాలు కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలతో తెలంగాణ రాజకీయాలు ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత కూడా బీఆర్ఎస్ పునర్మి ర్మాణంలో భాగంగా కేటీఆర్ ఇదే దూకుడు కొనసాగిస్తారా పలువురు అంచనా వేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల అనంతరం కేటీఆర్ పొలిటికల్ ఇమేజ్ మరింత పెరగనున్నది. అయితే ప్రస్తుతం కేటీఆర్ తన ప్రసంగాల్లో 'ప్రజా పాలన వర్సెస్ పదేళ్ల ప్రగతి పాలన' పేరిట ప్రచారం చేశారు. ఈ నినాదాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే దిశగా వ్యూ హాలు రచించే అవకాశం

ఉంది. కేటీఆర్ దూకుడు వ్యవహరిస్తుండటంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ప్రస్తుతం కేటీఆర్ ప్రదర్శించే దూకుడు కేవలం వ్యక్తిగత రాజకీయం కాదని, బీఆర్ఎస్ భవిష్యత్ దిశను నిర్ణయించే ప్రాధాన్య మైన ఉద్యమంగా మారుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. '2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం' అని స్పష్టమైన సందేశం ఇస్తూ బీఆర్ఎస్ పార్టీని కేటీఆర్ ముందుకు నడిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన పర్యటనలు, సమీక్షలు, వ్యూహాత్మక భేటీలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కేటీఆర్ను కలవడానికి ఐటీ, ఇన్ఫ్రా, విద్య, హెల్త్ రంగాల ప్రముఖులు వస్తున్న క్రమంలో పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్ దిశపై చర్చలు జరుగుతున్నాయి. ఇది కేటీఆర్కు పరిపాలనా స్థాయిలోనూ మద్దతు పెరుగుతోందనే సూచనగా కనిపిస్తోంది. అయితే జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల ప్రభావం భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలపై తప్పకుండా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటు జూబ్లీహిల్స్లో, అటు భవిష్యత్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ క్యాడర్ను కేటీఆర్ సన్నద్ధం చేస్తున్నారు.

--------------------

# అబ్కారీ ఆదాయమే 6500 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 7,

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు అక్టోబర్ నెల కాసుల వర్షాన్ని కురిపించింది. ఒకవైపు పండగల వేళ.. భారీగా మద్యం విక్రయాలు జరగడంతోపాటు.. మరోవైపు కొత్త మద్యం షాప్ల కోసం టెండర్లు పిలవడంతో భారీగా ఆదాయం సమకూరింది. గతంతో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్లో రాష్ట్ర ఖజానాకు భారీగా డబ్బులు వచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ అక్టోబర్లో ఆదాయం రావడం ఎక్సైజ్ శాఖ అధికారులను కూడా ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊపునిస్తూ.. ఎక్సైజ్ శాఖ రికార్డు స్థాయిలో అక్టోబర్ నెలలో ఆదాయాన్ని నమోదు చేసింది. కేవలం ఒకే ఒక్క నెలలో ఏకంగా రూ.6,348 కోట్ల భారీ ఆదాయం ప్రభుత్వ ఖజానాలో జమ అయింది. కొత్త మద్యం పాలసీ అమలు చేయడంతోపాటు.. అక్టోబర్ నెలలో పండుగల సీజన్ కలయికతో ఈ అద్భుతమైన వృద్ధి సాధ్యమైందని అధికారులు తెలిపారు. ఇక ఎక్సైజ్ శాఖకు వచ్చిన ఈ మొత్తం ఆదాయంలో దాదాపు సగం వాటా కొత్త మద్యం పాలసీ మార్పుల ద్వారానే వచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు.. తెలంగాణలో మొత్తం 2,620 మద్యం దుకాణాలకు 2 ఏళ్ల కాలానికి కొత్త లైసెన్సులు ఇచ్చే ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను ఆహ్వానించగా.. భారీగా స్పందన లభించింది. గతంలో మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఒక్కో షాప్ కోసం రూ.2 లక్షల దరఖాస్తు ఫీజు వసూలు చేసేవారు. అయితే ఈ మొత్తాన్ని వెనక్కి ఇచ్చేవారు కాదు. అయితే ఈసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దరఖాస్తు ఫీజును రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచింది. ఫీజును భారీగా పెంచినా.. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం 95,628 మంది దరఖాస్తు చేసుకోవడం గమనార్హం.

కేవలం మద్యం దుకాణాల దరఖాస్తుల ద్వారానే ఎక్సైజ్ శాఖకు రూ.2,868.8 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక లాటరీలో మద్యం షాపులు దక్కించుకున్న వ్యాపారులు తొలి విడతలో లైసెన్స్ ఫీజులో ఆరో వంతు మొత్తాన్ని అడ్వాన్స్గా చెల్లించగా.. అదనంగా మరో రూ.313 కోట్లు ప్రభుత్వానికి అందాయి. దీంతో లైసెన్సుల ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం రూ.3,180 కోట్లు అని లెక్క తేలిందిమరోవైపు.. అక్టోబర్ నెలలో బతుకమ్మ, దసరా వంటి వరుస పండుగలు.. జాతరలు ఉండటంతో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి.

# ఓ ఆర్ ఆర్ పనులు ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 7,

తెలంగాణ రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) ఉత్తర భాగం నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులు రావడంతో, భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం పంపిణీని అధికారులు ప్రారంభించారు. ఎన్‌హెచ్ఏఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రక్రియలో.. తొలి విడతగా ఎకరాకు రూ. 14 లక్షల నుంచి రూ. 16 లక్షల వరకు జమ చేస్తున్నారు. 158 కి.మీ మేర నిర్మించే ఈ రోడ్డు పనులు వేగవంతం కానున్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటైన రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) ఉత్తర భాగం నిర్మాణంలో కీలక ఘట్టం పూర్తయింది. ఈ మెగా ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఎట్టకేలకు పరిహారం పంపిణీని ప్రారంభించింది. కేంద్రం నుంచి అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతులు లభించడంతో, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించి అధికారులు గ్రామాల వారీగా అవార్డులు పాస్ చేసి.. నిర్వాసితుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం మొదలు పెట్టారు.ప్రస్తుతం భూముల మార్కెట్ విలువ ఆధారంగా ఎకరాకు సుమారు రూ. 14 లక్షల నుంచి రూ. 16 లక్షల వరకు పంపిణీ జరుగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ ధరను ప్రభుత్వం నిర్దేశించిన ధర ప్రకారమే చెల్లిస్తున్నారు. నిర్వాసితులకు అందే తుది పరిహారం మొత్తం దీనికి రెండింతలు పెరిగి, ఎకరాకు రూ. 30 లక్షల వరకు అందజేసే అవకాశం ఉందని అంచనా. రైతుల నుంచి ఆర్బిట్రేషన్ దరఖాస్తులు స్వీకరించి..

వాటిని జిల్లా కలెక్టర్ల ఆమోదం కోసం పంపారు. కలెక్టర్ ఆమోదం తర్వాతే రెండో విడత పరిహారం రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ మాట్లాడుతూ..




నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు జమ అయిన వెంటనే భూములకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను సేకరిస్తామని తెలిపారు.తెలంగాణలో ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి ఈ ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టు అత్యంత కీలకం కానుంది. ప్రస్తుతం ఉత్తర భాగం పనులు వేగవంతం కానున్నాయి. ఈ ఉత్తర భాగం మొత్తం 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఇది చౌటుప్పల్, భువనగిరి, జగదేవపూర్, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్ మీదుగా సంగారెడ్డి కంది వరకు విస్తరించి ఉంది. ఈ

రోడ్డు నిర్మాణం కోసం నాలుగు ప్యాకేజీలలోసుమారు రూ. 5557.02 కోట్ల వ్యయం చేయనున్నారు.ఎన్‌హెచ్ఏఐ ఇప్పటికే ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను పిలిచింది. ఒకవైపు పరిహారం పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తుండటం.. మరోవైపు టెండర్ల ప్రక్రియ మొదలు కావడంతో ట్రిపుల్ ఆర్ పనులు త్వరలో ప్రారంభమై, వేగంగా సాగే అవకాశం ఉంది. గత నెలలో అధికారులు అవార్డుల జారీని ప్రారంభించి, రైతులు, వారి ఆధీనంలో ఉన్న భూముల వివరాలను సేకరించారు. ఈ భూ సేకరణ ప్రక్రియ పూర్తయితే.. ట్రిపుల్ ఆర్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్తేజాన్ని ఇవ్వనుంది.

# జూబ్లీ ఓటర్లు ఎటూ..

హైదరాబాద్, నవంబర్ 7, (

తెలంగాణలో జూబ్లీహిల్ ఉప ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ప్రచార జోరు పెంచాయి. నవంబర్ 11న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రచారంలో వినూత్న పద్ధతులు అవలంబిస్తోంది. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ల ద్వారా కేటీఆర్ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజల మధ్య ఎండగడుతున్నారు. ఇక అధికార కాంగ్రెస్ ఇక్కడ గెలిచి హైదరాబాద్‌పై పట్టు సాధించాలని భావిస్తోంది. ఇక బీజేపీ కూడా తర్వాత అధికారం తమదే అని నిరూపిచాలంటే.. జూబ్లీహిల్స్ గెలవాలని భావిస్తోంది. ఈ క్రమంలో ఈ ఎన్నికలు ఇక్కడి ఓటర్లకు కూడా ఓపరీక్షగా మారాయి. జూబ్లీహిల్స్ రెండు సార్లు విజయాన్ని అందుకున్న బీఆర్ఎస్ ఈసారి ప్రజలకు చేసిన అభివృద్ధి పనుల జాబితాను చూపిస్తూ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో ఉంది. రహదారులు, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, ప్రజా సేవల విస్తరణ అనే అంశాలను ప్రధానంగా ప్రచారంలో వినిపిస్తోంది. పేదలకు అండగా, ధనికులకు సౌకర్యాలుగా రెండు వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పుకుంటోంది.ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, జూబ్లీహిల్స్‌లో మాత్రం ప్రత్యక్ష పనుల కంటే విమర్శలపై దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేకుండా పోయిందని చెబుతూ ప్రజాభిప్రాయాన్ని



ప్రభావితం చేయాలని చూస్తోంది. గెలిస్తే పనులు చేస్తామని నమ్మకం కల్పించే ప్రయత్నంలో ఉంది. కానీ ఇప్పటిదాకా చేసిన పనుల జాబితా లేకపోవడం ఓటర్లలో చర్చనీయాంశమవుతోంది.బీజేపీ జూబ్లీహిల్స్‌ను తెలంగాణలో ఎదుగుదలకు ప్రారంభ వేదికగా చూస్తోంది. "దేశవ్యాప్తంగా మేము పాలిస్తున్నాం, తెలంగాణలో కూడా ఎదగాలంటే ఈ సీటు అవసరం" అనే నినాదంతో ప్రచారం చేస్తోంది. స్థానిక అభ్యర్థి కన్నా పార్టీ బ్రాండ్ ప్రభావంపై ఆధారపడుతున్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తుంది.ఓటర్ల ముందున్న ప్రధాన ప్రశ్న ? బీఆర్ఎస్ గతంలో చెప్పిన అభివృద్ధి నిజమా, కాదా? కాంగ్రెస్ అధికార పార్టీగా ఉన్నందున నిధుల ప్రాధాన్యం దృష్టిలో ఉంచి ఓటు వేస్తారా? లేక జాతీయ స్థాయిలో ఉన్న బీజేపీకి స్థానికంగా అవకాశమివ్వాలా? అనే మూడు కోణాలు ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల గమ్యాన్ని నిర్ణయిస్తాయి. జూబ్లీహిల్స్ ఓటర్ ధోరణి నగరంలో రాబోయే ఎన్నికల దిశను సూచిస్తుంది. రాజకీయ పార్టీలు వాగ్దానాల సుదీర్ఘ జాబితా కంటే ప్రజలు చూసిన అభివద్ధినే తూకం వేస్తేనే ఈ పోరు ప్రజాస్వామ్య శక్తిని సార్థకం చేస్తుంది.

జనసేన, టీడీపీ ఎటూ

తెలంగాణలో ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. జూబ్లీహిల్స్ ఫలితాలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకమే. అక్కడ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య ప్రధానంగా పోటీ ఉంది. బిజెపి సైతం గట్టిగానే ప్రయత్నం చేస్తోంది. ట్రయాంగిల్ ఫైట్ లో నువ్వా నేనా అన్నట్టు పరిస్థితి ఉంది. ఇది గులాబీ పార్టీ సిట్టింగ్ స్థానం. దీంతో ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ సైతం గట్టిగానే పోరాడుతోంది. ముస్లింలను తమ వైపు తిప్పుకునేందుకుగాను అజారుద్దీన్ కు ఏకంగా మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఒకవైపు అధికారం, ఇంకోవైపు సామాజిక ఈక్వేషన్స్ నడుమ విజయం సాధిస్తాం అన్న ధీమాలో ఉంది కాంగ్రెస్ పార్టీ. కానీ సర్వేలు మాత్రం బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇటువంటి తరుణంలో ఆ నియోజకవర్గంలో ఎంతో కొంత క్యాడర్ ఉన్న తెలుగుదేశం పార్టీ వైపు ప్రధాన పార్టీలు చూస్తున్నాయి.వాస్తవానికి భారతీయ జనతా పార్టీకి(టిడిపి తో పాటు జనసేన మద్దతు ప్రకటించాలి. కానీ బిజెపి అడిగిందో.. లేదో తెలియదు కానీ జనసేన పార్టీ తరపున బిజెపి మద్దతు ప్రకటన వచ్చింది. కానీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రాలేదు. తెలంగాణకు చెందిన జనసేన నేతలు బిజెపికి మద్దతు ప్రకటించారు. అయితే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ మద్దతు ఎవరికీ అనే ప్రశ్న వినిపిస్తోంది. ఇప్పటివరకు టిడిపి నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే మెజారిటీ టిడిపి శ్రేణులు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇప్పటికీ రేవంత్ రెడ్డి తమ వాడు అన్న అభిప్రాయం టిడిపి క్యాడర్లో ఉంది. అందుకే అన్నదికారికంగా టిడిపి శ్రేణులు కాంగ్రెస్కు జై కొడుతున్నాయి.మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థి కుటుంబ నేపథ్యం అంతా తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా ఉంటుంది. ఆపై చంద్రబాబు కుటుంబంతో చనిపోయిన ఎమ్మెల్యే సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2014లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా టిడిపి నుంచి గాంధీ గెలిచారు. తరువాత గులాబీ పార్టీలో చేరిపోయారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లోనే ఆయన ఆ పార్టీలో చేరాల్సి వచ్చింది. కానీ చంద్రబాబు కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు. దీంతో తెలుగుదేశం పార్టీకి చెందిన కమ్మ సామాజిక వర్గం కొంతవరకు గాంధీకి మద్దతు తెలుపుతోంది. అయితే బిజెపి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాత్రం తమకు టిడిపి తో పాటు జనసేన మద్దతు ఉందని చెబుతున్నారు. అయితే టిడిపి అధికారిక ప్రకటన చేస్తుందా? లేకుంటే పార్టీ శ్రేణుల ఇష్టానికి వదిలేస్తుందా? అన్నది చూడాలి.

# రెట్టింపైన కొండగట్టు సేవల ఖర్చు

కరీంనగర్, నవంబర్ 7తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న భక్తులకు ఆలయ అధికారులు షాకింగ్ వార్త చెప్పారు. పలు రకాల ఆర్జిత సేవల టికెట్ ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలను ఒకేసారి డబుల్ చేశారు. పెరిగిన ధరలు ఈ నెల అనగా నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయని ఈవో తెలిపారు. భక్తులు దీన్ని గమనించాలని కోరారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న భక్తులకు అలర్ట్.. ఆర్జిత సేవల టికెట్ ధరలను పెంచినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ బుధవారం నాడు వెల్లడించారు. ఏ టికెట్ ధర ఎంత పెరిగింది అంటే.. చందన పూజ టికెట్ ధర గతంలో రూ.800 ఉండగా.. ఇప్పుడు దాన్ని ఏకంగా 1500 రూపాయలకు పెంచారు. అలానే రూ.400 ఉన్న అంతరాలయ దర్శనం టికెట్ ధరను రెట్టింపు చేశారు. అంటే 400 నుంచి రూ.800లకు పెంచారు.అలానే ప్రస్తుతం శాశ్వత అభిషేకం టికెట్ ధర రూ. 1,116 ఉండగా.. దాన్ని ఏకంగా ఒకేసారి రూ. 10 వేలకు పెంచారు.ఇదేకాక ఆలయంలో కొత్తగా అనేక రకాల ఆర్జిత సేవలు ప్రవేశపెట్టినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం సుప్రభాత సేవ సమయంలో.. స్వామి వారిని దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక దర్శన టికెట్ రూ.1000 తీసుకొచ్చార. అలానే శని గ్రహ పీడ నివారణ పూజ టికెట్ ధరను రూ.1000గా నిర్ణయించారు. మన్యసూక్త హోమం కోసం రూ. 2000, వడమాల టికెట్‌ను రూ.1,116గా నిర్ణయించారు. పెరిగిన వివధ దర్శన, పూజా టికెట్ ధరలు నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి అని ఆలయన ఈవో తెలిపారు. భక్తులు దీన్ని గమనించవల్సిందిగా కోరారు.అలాగే ఆలయానికి కొత్తగా పీఆర్వో కార్యాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆలయ ఈవో తెలిారు.

# క్రషర్ యజమానులకు మింగుడు పడని నిబంధనలు

రంగారెడ్డి, నవంబర్ 7, )

గనులలో జరుగుతున్న అక్రమాలను నియంత్రించడానికి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించగా, క్రషర్ యజమానులు కొత్త ఎత్తుగడలు వేశారు. అక్రమాలు నియంత్రిస్తే ప్రజలపైనే భారం పడుతుందని ప్రచారం చేయడమే గాక, ధరలు అమాంతం పెంచేశారు. అక్రమాలకు పాల్పడి ప్రజలకు తక్కువ ధరకు కంకర, రోబో సాండ్ సరఫరా చేసామని, ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల ధరలు పెంచక తప్పదని వినియోగదారులతో అంటున్నారు. ధరల పెరుగుదలకు ప్రభుత్వమే కారణమని దుష్ప్రచారం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లాలో మొన్నటి వరకు



రోబోసాండ్ టన్నుకు రూ.450 కి విక్రయించగా, ప్రస్తుతం రూ.580 కి పెంచారు. 20 ఎంఎం కంకర రూ.450 నుంచి రూ.600, 10 ఎంఎం కంకర రూ.400 నుంచి రూ.580,40 ఎంఎం కంకర రూ.580 కి పెంచారు. టన్నుకు రూ.130 నుంచి రూ.150 వరకు పెంచడంతో వినియోగదారులపై తీవ్రంగా భారం పడుతోంది. గతంలో క్వారీల నుంచి తరలించే కంకరకు టన్ను చొప్పున రాయల్టీ చెల్లించేవారు. ప్రభుత్వం ఈ విధానాన్ని మార్పు చేసింది. కొత్త నిబంధనలతో ఇటీవల జీవో జారీ చేసింది.ఇకనుంచి క్రషర్ల వాడిన విద్యుత్ యూనిట్ల ఆధారంగా రాయల్టీ వసూలు చేస్తారు. ఒక క్రషర్ కు ఒక నెలలో లక్ష రూపాయల కరెంటు బిల్లు వస్తే 25% అంటే రూ. 25 వేల వరకు రాయల్టీ చెల్లించాలి. ఈ నిబంధన ఉల్లంఘిస్తే రెట్టింపు జరిమానా విధిస్తారు. ఇంతకుముందు టన్ను కంకరకు రూ.150, ఇసుకకు రూ.40 వసూలు చేసేవారు. ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి పెద్ద మొత్తంలో కంకర తరలిస్తూ నామమాత్రంగా రాయల్టీ చెల్లించేవారు. అధికారుల సైతం లోపాయికారి ఒప్పందంతో అక్రమాలను నియంత్రించలేదు. జిల్లాలో 16 క్రషర్లు పనిచేస్తున్నాయి. ఇందులో కొన్నింటికే వే బ్రిడ్జిలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం కాంటా తప్పనిసరి ఉండాలి. కంకర తీసుకెళ్లే సమయంలో తూకం వేసి అందుకు అనుగుణంగా రాయల్టీ చెల్లించాలి. వినియోగదారులకు టన్నుల చొప్పున విక్రయిస్తారు. అయితే తూకం బయట వేస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం క్రషర్ వద్ద తప్పనిసరిగా వే బ్రిడ్జ్ ఉండాలి. ఇది జిల్లా గనుల శాఖకు అనుసంధానమై ఉంటుంది. కంకర ఎంత కాంటావేశారు? ఎంత తరలిస్తున్నారు? అదనంగా ఏమైనా దాటిస్తున్నారా? అనేది అధికారులు నిరంతరం పరిశీలిస్తారు. అంతేగాక తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. సీసీ కెమెరాలలో నిరంతరం పరిశీలిస్తారు. సీసీ కెమెరా, వే బ్రిడ్జిలు నెల రోజుల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అక్రమాలతో ధనార్జనకు అలవాటుపడిన క్రషర్ యజమానులకు ప్రభుత్వం జారీ చేసిన కొత్త నిబంధనలు మింగుడు పడడం లేదు. ఇప్పటివరకు క్రషర్ యజమానులు అనేక అక్రమాలకు పాల్పడ్డారు. కేటాయించిన విస్తీర్ణంలో కాకుండా చుట్టుపక్కల కూడా పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టారు. కొన్నిచోట్ల చాలా లోతుగా ఇష్టానుసారంగా తవ్వకాలు చేశారు. అంతేగాక అక్రమ పేలుళ్లు కూడా జరిపారు. వెలికి తీసిన కంకర కు లెక్క పత్రం ఏమీ లేదు. పరిమితికి మించి టిప్పర్లలో రవాణా చేశారు.రవాణా సమయంలో నిబంధనలు ఉల్లంఘించారు. ఓవర్ లోడ్ వల్ల రోడ్లు ధ్వంశమయ్యాయి. రోడ్లమీద కంకర పడడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్రషర్ యజమానులు కేవలం ధనార్జన పైనే దృష్టి పెట్టారు. కొన్నిచోట్ల దౌర్జన్యాలకు పాల్పడ్డారు. క్రషర్ వద్దకు ఎవరిని రానీయకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేసుకున్నారు. మేడ్చల్ జిల్లాలో రాజకీయ నాయకులకు, వారి బంధువులకు క్రషర్లు ఉన్నాయి. వీరు ఎవరు కూడా నిబంధనలు పాటించలేదు. ఇకనైనా క్రషర్ యజమానులు కొత్త నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సమస్యల వలయంలో రామచంద్రాపురం

మెదక్, నవంబర్ 7

పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన మున్సిపల్ ఫంక్షన్ హాల్ ఇప్పు డు ప్రజలకు అందుబాటులో లేకపోగా నిర్లక్ష్యం, అసాంఘిక చర్యలకు అడ్డాగా మారింది. ప్రజా సౌకర్యార్థం నిర్మించిన ఈ భవనం చుట్టుపక్కల చెత్త, పగిలిన గాజు సీ సాలు, మలినాలు పేరుకుపోవడంతో ప్రాం గణం దుర్వాసనతో నిండిపోయింది.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాళ్ళలో పేద, మధ్య తరగతి కుటుంబీకులు శుభకార్యాలు చేసుకోవడానికి లక్షలాది రూ పాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మధ్య తరగతి కుటుం బాలకు అందుబాటులోకి తీసుకువచ్చేందు కు ప్రభుత్వ నిధులతో ఫంక్షన్ హాల్ ను రూ.8 కోట్లతో నిర్మాణం చేసి ప్రారంభించా రు.ఈ ఫంక్షన్ హాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ పర్యవేక్షణ లోపం కా రణంగా ఇప్పటి వరకు ఎవరు కూడా అం దులో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదు. ఫంక్షన్ హాల్ నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం మున్సిపాలిటీకి చెందుతుంది. సరియైన పర్యవేక్షణ, నిర్వహణ చేసివుంటే తెల్లాపూర్ మున్సిపాలిటీకి సరియైన ఆదా యం వచ్చేదని ప్రజలు వాపోతున్నారు. ఫంక్షన్ హాల్ వెనుకభాగం పూర్తిగా చెత్తతో కప్పబడి ఉండగా, రాత్రివేళల్లో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవిస్తూ అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ఈ హాల్ ఇంత దయనీయ స్థితిలో ఉండటం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. ప్రభుత్వం కోట్ల రూపాయలు




ఖర్చుచేసి

నిర్మించిన ఈ భవనం ఇంత చెత్తగా మార డం బాధాకరమని, తక్షణమే అధికారులు స్పందించి శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అంతేగాకుండా ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో భద్రతా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలను అధికారులు అరికట్టాలని డి మాండ్ చేస్తున్నారు. కాగా ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ విజయ్కుమార్ వివరణ కోసం ప్రయత్నించగా ఆయన అందు బాటులో లేరు.

# చిట్టి పేరుతో మోసం చేసిన వ్యాపారి అరెస్ట్

పెద్దపల్లి :అధిక డబ్బులు వస్తాయని ఆశజూపి అమాయక ప్రజల నుండి చిట్టిల పేరున పెద్దపల్లి పట్టణంలో సుమారు 40 మంది వద్ద నెలసరి డబ్బులు తీసుకొని వారికి డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు గురిచేసి గత డిసెంబర్ నెలనుండి తప్పించుకొని తిరుగుతున్న పెద్దపల్లి పట్టణం లోని భరత్ నగర్ కీ చెందిన ఠాకూర్ హనుమాన్ ప్రసాద్ ను పోలీసులు పట్టుకున్నారు. వి వరాల్లోకి వెళ్ళితే గత కొన్నేళ్లుగా అనుమతి లేకుండా చిట్టీ వ్యాపారాన్ని నిర్వహిస్తూ అతనికి దగ్గర వ్యక్తుల వద్ద చిట్టి నిర్వహించి వారికి డబ్బులు ఇవ్వకుండా హైదరాబాద్ కు మాకాం మార్చాడని పోలీసులు వివరించారు. పలువురు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యేకంగాటీమ్ ను ఏర్పాటు చేసి హనుమాన్ ప్రసాద్ ను అరెస్ట్ చేసి, మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్ ఐ లక్ష్మణ్ తెలిపారు. అతని బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు

## ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 7 (భారతశక్తి):ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం దర్శించుకున్నారు. ఆడెల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకల సందర్భంగా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు. నూతన ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, మంగళహారతులు, తీర్థప్రసాదాలు కలెక్టర్ కు అందజేశారు. శాలువాతో సన్మానించారు.



అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాంగ సుందరంగా నూతన ఆలయం ప్రారంభించుకొని, అమ్మవారి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

అమ్మవారిని దర్శించుకున్న వారిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ భోజా గౌడ్, ఈవో భూమయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సాహితీ రాము స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల శబరిమల మహాపాదయాత్ర

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 7 :

అక్టోబర్ 6న సంగారెడ్డి నవరత్నాలయ దేవస్థానం నుండి సాహితీ రాము గురు స్వామి ఆధ్వర్యంలో తిరుపతి, కాణిపాకం,అరుణాచలం,శబరిమల వరకు మహా పాదయాత్ర గా బయలుదేరిన స్వాములు సోమవారం అరుణాచలం చేరుకున్నారు.



మంగళవారం ఉదయం అరుణాచల గిరి ప్రదక్షిణ పూర్తి చేశారు. స్వామి దర్శనం పూర్తిచేసుకొని శబరి గిరి వైపు పయనమయ్యారు. శబరిమల వరకు పాదయాత్ర కొనసాగుతుందని సాహితీ రాము గురు స్వామి తెలిపారు.ఇప్పటి వరకు పాదయాత్ర 900 కిలోమీటర్లు పూర్తి చేసుకుందని తెలిపారు.యాత్ర అద్భుతం గా కొనసాగుతుందని స్వాములు ఉత్సాహంగా నడుస్తున్నారని సంగారెడ్డి గురు స్వాములు, మాత స్వాముల ఆశీస్సులు కావాలని రాము స్వామి తెలిపారు.

## అభివృద్ధి పనులకు 2కోట్ల హెచ్ఎండిఏ నిధులు మంజూరు: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 7




సంగారెడ్డి పట్టణ అభివృద్ధిలో భాగంగా హెచ్ఎండిఏ నుంచి రెండు కోట్ల నిధులు మంజూరైనాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంజూరైన నిధుల కేటాయింపులకు సంబంధించిన పనులను వివరించారు. రాజంపేట నుంచి ఈద్గా వరకు సిసి రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్, కాంపౌండ్ వాల్ సిసి వాచ్మెన్ లైటింగ్ ఏర్పాట్లకు ఈ నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించి ఇటీవలే సమీక్ష చేయడం జరిగిందన్నారు. రాజంపేట ఎక్స్ రోడ్డు నుంచి ఫిల్టర్ బెడ్ మీదుగా ఈద్గా రోడ్డు పూర్తిగా శిథిలమైందని వర్షాలతో బురదమయంగా మారుతుందని నడవడానికి వీల్ లేకుండా పోయిందని అధికారుల దృష్టికి తీసుకువచ్చిన విషయం గుర్తు చేశారు. స్థానికుల ఇబ్బందులను తెలుసుకొని హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. అధికారుల సమన్వయంతో తయారుచేసిన ప్రతిపాదనలను టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డికి విన్నవించగా హెచ్ఎండిఏ అధికారులతో మాట్లాడి రెండు కోట్ల నిధులు విడుదల చేసేందుకు సహకరించిందని పేర్కొన్నారు. త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

## చిన్నారులకు గౌన్లను అందజేసిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ, నవంబర్ 07 (భారత శక్తి) : వేములవాడ



మున్సిపల్ పరిధిలోని కోరుట్ల రోడ్ లో బేడ బుడగ జంగాల కాలనీ నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా చిరు సత్కారాలకు వచ్చిన శాలువాలతో కుట్టిన గౌన్లను శుక్రవారం వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### టీబీ, డ్రగ్స్ రహిత కరీంనగర్ గా తీర్చిదిద్దడానికి మిషన్ మోడ్ లో పనిచేయాలి

### కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో గవర్నర్ ముఖాముఖి

### జిల్లా సమగ్ర స్వరూపంతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపిన గవర్నర్...

కరీంనగర్, నవంబర్7 (భారతశక్త ప్రతినిధి):

కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. కరీంనగర్ ను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటన పర్యటనలో భాగంగా గవర్నర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు. జిల్లాలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య , జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టిబి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ , గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం మహాలక్ష్మి పథకం అమలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారు. జిల్లాలో 777 అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం సభ నిర్వహిస్తూ మహిళలు పిల్లల పోషణ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మహిళా సమస్యల పరిష్కారానికి శుక్రవారం సభ ఒక వేదికగా నిలుస్తోందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు అధికారులకు ప్రభుత్వ సిబ్బందికి సైన్ లాంగ్వేజి లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. దీంతో గవర్నర్ మంత్రముగ్ధులై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతినీ గవర్నర్ అభినందించారు.

అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలనీ, టిబి రాకుండా జాగ్రత్త పడాలనీ, టిబి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. కవులు, రచయితలు,



ప్రజా ప్రతినిధులు అందరిని టీబీ నియంత్రణలో బాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్- సబ్ కా ప్రయాస్, టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారనీ, జిల్లాను రోల్ మాడల్ గా తీర్చిదిద్దాలని , అందరికి టిబి లక్షణాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దీంతో త్వరగా టిబిని నిర్మూలించవచ్చాన్నారు. టి బి ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరు బాద్యతగా వ్యవహరించాలన్నారు. టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శంగా నిలపాలని తెలిపారు. జిల్లాలో కవులు, కళాకారులు , రచయితలు వివిధ రంగాలలోని ప్రముఖులను టీబి ముక్త్ భారత్ లో భాగస్వాములను చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి టీబిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

కరీంనగర్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా అధికారులు ప్రజలు కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు.

ఈ రెండు అంశాలపై తో పాటు, మహిళా సాధికారతకు కృషి కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న మేధావులు విద్యావంతులు ఇంటికి పరిమితం కాకుండా జ్ఞానాన్ని సమాజానికి పంచాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. ప్రపంచంలోనే అత్యధికంగా మనదేశంలోనే యువత ఉందని రాబోయే రోజుల్లో భవిష్యత్తు భావితరానిదేనని స్పష్టం చేశారు. దీంతోపాటు సమాజంలో నాటుకున్న సామాజిక రుగ్మతలను రూపుమాపాలని పిలుపునిచ్చారు.

ఇందులో ప్రధానంగా వరకట్న సమస్యలు, బాల కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడిని పూర్తిగా నిరోధించాలన్నారు. సామాజిక రుగ్మతలు రూపుమాపితినే భారత్ కు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. దృఢమైన భారత్ ను నిర్మించడానికి అందరూ కలిసికట్టుగా నడుంబించాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి అందరు పాటుపడాలని కేవలం అధికారుల తోనే కాకుండా ప్రజలందరి సమిష్టి కృషితో సమాజం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. కరీంనగర్లో కవులు, కళాకారులకు విద్యావేత్తలకు కొదవ లేదన్నారు. వారి సేవలను జిల్లా అధికారులు ఉపయోగించుకోవాలన్నారు. సమాజంలో సమస్యల పరిష్కారానికి సమర శంఖం పూరించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐ. టి లే కాకుండా మనవీయా కోణంతో పని చేయాలి అని అన్నారు. వందేమాతరం గీతం జాతిని ఉగ్రూతలు ఊగించిందని తెలిపారు. నేటితో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తవడం దేశం గర్వించదగ్గ విషయం అన్నారు. బకిం చంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ వందేమాతరం గీతం ప్రజలకు ఎప్పుడు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తాను విస్తృతంగా పర్యటిస్తున్నానని తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రంగా వెలుగొందుతుందని తెలిపారు. తెలంగాణ ఘనమైన వారసత్వ సంపదతో సంస్కృతికి సంప్రదాయాలతో వెలసిల్లుతున్నదని పేర్కొన్నారు. భారత్ ను అజయ శక్తిగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ప్రముఖ వ్యక్తులు పరిచయం చేసుకున్నారు. ప్రముఖులు వారు చేస్తున్న సామాజిక సేవలు వివిధ కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణలో కరీంనగర్ జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని ఆ గుర్తింపును జిల్లా కలెక్టర్ యంత్రాంగం మరింత ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని గవర్నర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గవర్నర్ హైరాబాదుకు తిరుగు ప్రయాణం కాగా ఆయన పర్యటన ముగిసింది.

## లెక్టరేట్ లో వందేమాతరం గేయాలాపన

కరీంనగర్, నవంబర్7(భారతశక్తి ప్రతినిధి):

స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం సామూహికంగా గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కరీంనగర్ కలెక్టరేట్లో గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా




అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కమీషనరేట్లో ఘనంగా వందేమాతరగేయ వార్షికోత్సవం

భారత జాతీయ గేయం వందేమాతరం గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కమీషనరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం వందేమాతర గేయాన్ని అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, వందేమాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.

## యువత లక్ష్యంపై దృష్టి సారించి.. ముందుకు వెళ్లాలి:

### జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్.



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 07 (భారత శక్తి) : యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ముందుకు సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజనో త్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఇందులో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వకృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు/ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యపై కలెక్టర్ ఆగ్రహం

### – పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి ని సస్పెన్షన్ చేయాలని ఆదేశం

### – ఎఫ్ ఆర్ ఎస్ ను సక్రమంగా వినియోగించాలి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 7:



సంగారెడ్డి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ సమస్యపై కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రధానోపాధ్యాయులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడం తో పాటు , పాఠశాలలో శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను ఆదేశించారు . పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగించి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు . ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర శుభాకాంక్షలతో అభినందించిన సీఎం



కరీంనగర్, నవంబర్ 7(భారతశక్తి ప్రతినిధి):

కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ శుక్రవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కర్ర రాజశేఖర్ ను శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా కర్ర రాజశేఖర్ అర్బన్ బ్యాంకు అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళిక, పలు అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అలాగే వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని, వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు...

ాంగ్రెస్ పార్టీకే కట్టుబడి ఉంటాను

అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ ఏపార్టీ అనే సందిగ్ధత తొలగింది...ఈ మేరకు చైర్మన్ రాజశేఖర్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటానని చెప్పడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో గత కొన్ని రోజులుగా నానుతున్న చర్చకు చైర్మన్ ఫుల్ స్టాఫ్ పెట్టారు..దీంతో కార్యకర్తల్లో ఆసక్తికర చర్చ ముగిసింది.

# యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన



వేములవాడ, నవంబర్ 07 (భారత శక్తి) : ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవేర్ నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా యాంటీ రాగి చట్టంపై ప్రబుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సిఐ వీర ప్రసాద్ హాజరై మాట్లాడుతూ విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని స్పష్టం చేశారు.ర్యాగింగ్ కు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు.ఎవరైనా ర్యాగింగ్ లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. విద్యార్థుల మేలు కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగి మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు.విద్యార్థినుల పట్ల గౌరవంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ సభ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌరులను ఏకతాటిపై నడిపినది వందేమాతరం గీతం: సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



సూర్యపేట,భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7:

150 వసంతాల వందేమాతర ఉత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో 2000 మంది పౌరులు, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ నర్సింహా ఐపిఎస్ గారు పాల్గొని మాట్లాడారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక 60 ఫీట్ రోడ్డు నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు వందేమాతరం నినాదాలు భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం యొక్క స్థితిగతులను భారతదేశంలో ఉన్న పరిస్థితులను ప్రజల యొక్క అభిమతాన్ని తెలియపరుస్తూ బంకించంద్ర చటర్జీ గారు ఈ వందేమాతర గీతాన్ని రచించారు నేటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా వ్యాధి నిర్వహించడం జరిగింది అన్నారు. వందేమాతర గీతం భారతదేశానికి స్వతంత్రం రాకముందు ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో కులమతాలకు అతీతంగా ప్రజలను చైతన్య పరిచి ముందుకు తీసుకువచ్చి ఐక్యతతో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించిందని వందేమాతరం యొక్క గొప్పతనం ఈ పాట వలన ఎందరో త్యాగదనులు దేశం కోసం పోరాడిన గొప్ప చరిత్ర ఈ పాటకు ఉందని తెలియజేశారు సూర్యాపేట పట్టణంలో వివిధ పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ ర్యాలీగా పాల్గొని వాణిజ్య భవన్ సెంటర్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, నరసింహ చారి, సిఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ ఐ లు మరియు పోలీసు సిబ్బంది, పట్టణ ప్రముఖులు,

వందేమాతరం గీతాలాపన కమిటీ సభ్యులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్, తోట శ్యామ్ ప్రసాద్, ప్రసన్న, దశరథ, సృజన కుమార్ , ఉపేందర్, వెంకట్ రెడ్డి, హైమవతి, శ్రీదేవి, నరసింహ,, మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం ఆలపించటం మనకు దొరికిన మంచి అవకాశం: అదనపు కలెక్టర్ కె. సీతారామారావు



సూర్యాపేట,భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7:

వందేమాతర గీతం ఆలపించడం మనకు దొరికిన మంచి అవకాశం అని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు పాల్గొని వందేమాతరం గేయాన్ని కలెక్టరేట్లోని ఉద్యోగస్తులందరితో ఆలపించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తి అయ్యాయని, భారత స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపి రణ నినాదంగా ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు.బెంగాలీలో రచించిన ఈ గేయం తెలుగులో '' భారతమాత నీకు వందనం, గలగల పారే ప్రవాహాలతో మలయ మారుతముల చల్లని గాలులతో, సస్యశ్యామలమైన దేశమా నీకు వందనాలు అని భారతదేశాన్ని కీర్తిస్తూ రచించారని, బెంగాల్ విభజన అయిన తర్వాత వందేమాతరం ఇంకా ప్రసిద్ధి చెందిందని, ఈ గీతం నేటికి కూడ అఖండ భారత దేశంలో ప్రతి ఒక్కరి నోట పలుకుతుండడం మన అదృష్టం అని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహ,గిరిజన సంక్షేమ అధికారి శంకర్, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెంట్లు సాయి, శ్రీలత టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

## రాజస్థాన్ అజ్మీర్ షరీఫ్ దర్గాలో కిమ్ పహాద్ ప్రత్యేక ప్రార్థన



కరీంనగర్, నవంబర్7(భారతశక్తి ప్రతినిధి):

సమాజసేవలో అంకితభావం కలిగి కార్యకర్తల అభ్యున్నతే లక్ష్యంగా పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ పాల్గొంటున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కే డిసిసి అధ్యక్ష పదవి కట్టబెట్టాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా కిమ్ ఫహద్ మాట్లాడుతూ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి బీసీ, ఎస్సీ, మైనార్టీ, విద్యార్థి సంఘాలతో సత్సంబంధాలు కలిగినారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా, పార్టీ శ్రేణులతో ముందుకు వెళ్లడమే ఆయన మనసు తెలుసన్నారు. రాబోయ్ రోజుల్లో కరీంనగర్ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మురుగించాలన్న కార్యకర్తలకు న్యాయం జరగాలన్న, పార్టీకి పూర్వ వైభవం రావాలన్న కార్యకర్తలకు మేలు జరగాలన్న నరేందర్ రెడ్డి కి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని మా ప్రగాఢ విశ్వాసం అన్నారు.పార్టీలో కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటు, పార్టీకి అన్ని వేళల్లో సేవలను అందిస్తూ అందరికంటే పై చేయి సాధిస్తూ మార్గదర్శకంగా ఉంటున్న నరేందర్ రెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. ప్రజలు సైతం నరేందర్ రెడ్డికి అధ్యక్షునిగా చేస్తే బాగుంటుందని కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. మా విన్నపాన్ని పరిగణలోకి తీసుకొని, కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకత్వాన్ని అందిస్తారని ఆశిస్తునామన్నారు.

# క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం:డాక్టర్ కే.నాగరాజు



కడప, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 07:జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు అధ్యక్షతన జాతీయ కాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా "క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం" అనే నినాదంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి అవగాహన ర్యాలీ జరిగినది. ఈ సమావేశంలో డాక్టర్ కే.నాగరాజు మాట్లాడుతూ సమాజంలో జీవన ప్రమాణాలు పెరగడం జీవనశైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత వ్యాధులు పెరుగుతున్నాయి. బిపి, షుగర్ లతోపాటు ఈ రోజుల్లో క్యాన్సర్ వ్యాధులు కూడా పెరుగుచున్నాయి అని తెలిపారు. ఈ క్యాన్సర్ వ్యాధులు సకాలంలో గుర్తిస్తే పూర్తిగా నయం అవుతుందని, ఆలస్యంగా గుర్తించబడడం వలన తిరిగి నయం చేయలేని పరిస్థితిలో ఉంటాయని అధిక మరణాలు సంభవిస్తాయని ఈ పరిస్థితుల్లో పేషంటుతో పాటు కుటుంబ ఆర్థిక భారం, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు పైబడిన ప్రతి పౌరునికి ఉచితంగా నోటి రొమ్ము మరియు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పిస్తోంది. ఈ పరీక్షలు చేయించుకోవడానికి మీ ఇంటి వద్దకు వచ్చే ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని అలాగే మీ సమీపంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడతాయని తెలిపారు. క్యాన్సర్ అంటే భయపడాల్సిన పనిలేదు ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నయం చేయగలరని డాక్టర్ ప్రవీణ్ (ఆర్.బి.ఎస్.కే. మరియు ఎన్సీడీ)గారూ తెలిపారు, ఈ ర్యాలీ ఐటిఐ సర్కిల్ వరకు సాగినది ఇక్కడ క్యాన్సర్ పై ప్రతిజ్ఞ చేశారు. వందేమాతర గేయం 150 సంవత్సరాలు అయిన సందర్భంగా వందేమాతర గేయాన్ని అందరూ కలిసి ఆలపించారు. ఈ ర్యాలీలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, డాక్టర్ రవిబాబు, డాక్టర్ ప్రవీణ్,డాక్టర్, డాక్టర్ వెంకటాచంద్రా రెడ్డి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాంజనేయులు, పట్టణ ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్స్, డెమో భారతి, ఆరోగ్యశాఖ ఆఫీస్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# కాలయాపన చేయకుండా శాశ్వత పరిష్కారం చేయాలి

## స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులకు దీక్ష కాదు హక్కు: ఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్




కరీంనగర్, నవంబర్ 7(భారతశక్తి ప్రతినిధి): కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా శాశ్వత పరిష్కారం చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిఫ్, పిజి రీయింబర్స్ మెంట్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనిఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం (కోర్టు చౌరస్తా) వద్ద కళ్లకు గంతలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు, అది విద్యార్థుల హక్కు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల నుండి కళాశాలలు మూసివేసి యాజమాన్యాలు నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేకపోవడం బాధాకరమని ఆరోపించారు. కమిటీలు పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం ఫీజులు బకాయిలు విడుదల కోసం శాశ్వత పరిష్కారం చేయాలనీ కోరారు. అధ్యయనం చేసి, నిర్ణయిస్తామని చెప్పడం అంటే పూర్తిస్థాయిలో ప్రభుత్వం తమ భాధ్యత నుండి తప్పుకోవడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు రోడ్లమీదకి వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదనీ మండిపడ్డారు. రియంబర్స్మెంట్ ఇవ్వమని కళాశాల యజమాన్యాలు అడుగుతే వారి పైన విజిలెన్స్ దాడులు చేయించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే మార్పు తీసుకొస్తా అని మానిఫెస్టోలో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పి మాట తప్పిన పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా విద్యాశాఖ కి మంత్రిని కేటాయించిన పరిస్థితి లేదు. విద్యాశాఖను రాష్ట్ర ముఖ్యమంత్రి తన గుప్పెట్లో పెట్టుకుని విద్యార్థులకు ద్రోహం చేసే కుట్ర రేవంత్ రెడ్డి చేస్తున్నాడని అన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆసపెల్లి వినయ్ సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, దుర్గం భోగేష్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, అక్షయ్, నాయకులు అజయ్, మహేష్, సంతోష్, మణికంఠ, తేజ, ఈశ్వర్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల కోసం రగడ..!

- –రెండు సొసైటీ సభ్యుల మధ్య వైరం
- –మంత్రి అండతో గుత్తేదారులు ఇష్టారాజ్యం
- –గుత్తేదారుల కనుసన్నలతో ఒక సొసైటికే కొమ్ముకాస్తున్న అధికారులు
- –న్యాయం చేయాలని కె.కొండాపురం గ్రామానికి చెందిన శ్రీ సీతారామ సొసైటీ సభ్యుల ఆందోళన
- –కలెక్టరేట్ ఎదుట బైటాయించి నిరసన..
- –జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి.. తగిన చర్యలు తీసుకుంటామని హామీ..



కొత్తగూడెం,నవంబర్ 07 (భారతశక్తి): భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలంలో ఇసుక క్యారీల కోసం కాంట్రాక్టర్ల మధ్య రగడ మొదలైంది. మంత్రి అనుచరుడైన గుత్తేదారు ఓ వర్గానికి వంతపాడుతూ.. అధికారులతో పావులు కదుపుతూ మా గిరిజనుల మధ్య చిచ్చు పెట్టి ఇసుక క్యారీని దక్కించుకొని మాకు అన్యాయం చేయాలని, గిరిజనుల సహజ సంపదను దోచుకునేందుకు కుయుక్తులు చేస్తున్నారని మరో వర్గం గిరిజనులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మండలం కె.కొండాపురం గ్రామనికి చెందిన శ్రీ సీతారామ సొసైటీ సభ్యులు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సొసైటీ అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ.. గుత్తేదారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని, సొసైటీ రిజిస్ట్రేషన్ మా సొసైటికి చేసి ఆరు నెలలు అవుతున్నా ఇసుక క్యారీని కేటాయించకుండా రెండు వారాల కిందట అక్రమ మార్గంలో సరైన పత్రాలు లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న సొసైటికి కేటాయింపులు చేశారని ఆరోపించారు. మా సంఘంపై ఉద్దేశపూర్వకంగా లేనిపోని అభాండాలు వేస్తూ ఎంక్వైరీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని, మా సొసైటికి అన్ని అర్హతలు ఉన్నా గుత్తేదారుల కనుసన్నల్లో అధికారులు పనిచేస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని, సొసైటీకి రాజీనామా చేసిన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ రెండు సంఘాలలో కొనసాగుతున్నామని తప్పుడు పత్రాలు ద్వారా ఇసుక క్వారీ మాకు కాకుండా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ ముత్యాలమ్మ ఇసుక క్వారీ పాలక వర్గం రిజిస్ట్రేషన్ లో కె.కొండాపురంతో పాటు అన్నారం గ్రామాల పేరుతో చేశారని, కానీ రెవెన్యూ పంచాయితీలు వేరని, కానీ అధికారులు గుత్తేదారుల డబ్బులకు లొంగి కె.కొండాపురం గ్రామానికి చెందిన మాకు కాదని ఇతర గ్రామాలకు, ప్రభుత్వం ఉద్యోగం ఉన్న వారు సభ్యులుగా చేసి రిజిస్ట్రేషన్ చేశారని, ఎంక్వైరీ ఆఫీసర్ స్వప్న ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమకు అన్యాయం చేస్తోందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సమ్మ, జయలక్ష్మి, భారతి, నాగలక్ష్మి, యర్రమ్మ, నర్సమ్మ, వెంకటరమణ, భద్రమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల

## నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం

### ఎస్ యు రెండో స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. గురువారం యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమానికి గవర్నర్ హాజరై 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. అలాగే వందేమాతరం గీతాన్ని ప్రారంభించి, విద్యార్థుల నృత్య ప్రదర్శన, అంధ విద్యార్థుల పాటలను ఆలకించారు. అనంతరం గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో ఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో , విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు


విద్యారంగం బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని అన్నారు. ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుంది అని అన్నారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు. ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు. అందరూ సమానంగా జీవించే సమాజమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసిస్తుందని, భయాన్ని, అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషి తో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్నిఅనుసరించాలని పిలుపునిచ్చారు. ముందుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూల బొకేతో గవర్నర్ కు స్వాగతం పలికారు. అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆధ్వర్యంలో



పోలీసు గౌరవ వందన స్వీకరించారు. యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి. రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలి: జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్- సిద్ధార్థ

సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7:



ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ భారత శక్తి ప్రతినిధితో తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 52 కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలలో వేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని ఇంటి నిర్మాణాలలో లబ్ధిదారులకు సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని ఆదేశించారు. సాంకేతిక లోపాల వల్ల కొన్ని సమస్యలు వస్తే లబ్ధిదారులు ఆందోళన చెందకుండా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. జిల్లాస్థాయి రిపోర్టు నివేదికలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అందిస్తున్నామని అన్నారు.

## 25న కరీంనగర్ లో జరిగే మత్స్యకారుల రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

### పోస్టర్ ఆవిష్కరణ చేసిన మాజీ చైర్మన్ చేతి ధర్మయ్య




కరీంనగర్, నవంబర్7(భారతశక్తి ప్రతినిధి):

తెలంగాణ మత్స్యకారుల కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు నవంబర్ 25,26,27 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ సభలను జయప్రదం చేయాలని ఉమ్మడి రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య మాజీ చైర్మన్ చేతి ధర్మయ్య పిలుపునిచ్చారు. నవంబర్ 25 తేదిన వేలాది మంది మత్స్యకారులతో గీత భవన్ చౌరస్తా నుండి రెవిన్యూ గార్డెన్ వరకు మత్స్యకారుల మహా ప్రదర్శన ఉంటుందనీ చెప్పారు. ఈ మహాసభ లకు అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ, రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. శుక్రవారం భారత్ నగర లోని మెడికల్ రిప్రెంటేషన్ అసోసియేషన్లో గోదాప్రతిని జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర 4వ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, మత్స్యకారులతో బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిగా మత్స్యకారులు తరలి రావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం గత 25 ఎండ్ల సుదీర్ఘ పోరాటాల అనుభవాలు, చరిత్ర కలిగిన సంఘం, ఉమ్మడి రాష్ట్రంలో నుంచే మత్యకారుల సమస్యలపై అనేక రాజీలేని పోరాటాలను నిర్వహించిందన్నారు. మత్స్యకారులకు 6 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో, నాణ్యమైన ఉచిత చెప పిల్లలు ఇవ్వాలని గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను మత్స్యశాఖ పరిధిలోనికి తేవాలని ప్రతి మత్స్యకారుడికి ద్విచక్ర వాహనాలు, మొబైల్ మార్కెటింగ్ వాహనాలు ఇవ్వాలని అధికంగా పెంచిన చెరువులు కుంటలు లీజులను తగ్గించాలని, కబ్జాలకు గురవుతున్నా చెరువులు కుంటలపై అనేక రాజీలేని పోరాటాలు చేసి సాధించింది. కోహెడలో చేపల మార్కెట్ కోసం 10 ఎకరాల భూమి కేటాయించే విధంగా మన సంఘం ప్రధాన కృషి చేసింది. అనేక హక్కులు కోసం పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఉంది. నవంబర్ 25న జరిగే భారీ బహిరంగ సభ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డోలి రాజయ్య, తెలంగాణ మత్స్యకారుల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెలా బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు పిట్టల వెంకటేశం, జునగిరి గణేష్, కోశాధికారి పప్పు సదానందం, నాయకులు మర్రి శశికళ, నాగుల అరుణ, షెర్వ మల్లికార్జున్, జడిగల రాజన్న, కొత్తూరు అంజి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఐడిఓసి లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 07:



వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం "వందేమాతరం" రచయిత శ్రీ బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ (ఐడిఓసి) ప్రాంగణంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మదన్ మోహన్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.

## జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి

### వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్న జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి



కరీంనగర్, నవంబర్ 7(భారతశక్తి ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కుటుంబసమేతంగా దర్శించుకుని వేడుకున్నారు.

కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామితో పాటు తిరుపతిలో కొలువై ఉన్న పద్మావతి అమ్మవారిని ప్రెస్ క్లబ్ అధ్యక్షులుఎన్నం కిషన్ రెడ్డి - మంజుల దంపతులు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడీటేషన్లు వెంటనే ఇవ్వాలని, ప్రతి మూడు నెలలకోసారి పొడిగించవద్దని మొక్కానన్నారు. వెంటనే అక్రిడీటేషన్ కమిటీలను జిల్లాల వారీగా వేయాలని మొక్కినట్లు ఆయన వివరించారు. అలాగే రైల్వే పాసులను పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులివ్వాలని, కోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్రంలో అర్హులైన జర్నలిసస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇప్పించేలా చూడాలని స్వామిని కోరానని కిషన్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని, ఇటీవల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలనీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్ల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రభుత్వం జర్నలిస్టులతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వ%శీ% అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించేలా పాలన అందించేవిధంగా స్వామి వారు దీవెనలు ఎల్లవేళలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉండాలని మొక్కుకున్నానని తెలిపారు. కిషన్ రెడ్డి - మంజుల దంపతుల వెంట పెండ్యాల శశిధర్ రెడ్డి- శ్రీలత, రాళ్ళబండి చంద్రశేఖర్ రెడ్డి - సాహితీ , పెండ్యాల సుజాత,విజయ, శారద, పవిత, కమల, గౌతమి, గౌరీ,పద్మ, భవాని, శైలజ, లక్ష్మి,వికాస్ రెడ్డి - మౌనిక , అబ్బిడి మల్లారెడ్డి, అబ్బిడి లక్ష్మా రెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి,అబ్బిడి గౌతమ్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పాతురి రవీందర్ రెడ్డి,సుధీరెడ్డి రమేష్ రెడ్డి, అబ్బిడి రాజిరెడ్డి,శ్రీపాల్ రెడ్డి, జయపాల్ రెడ్డి, బండ అశోక్ రెడ్డి, తదితరులున్నారు.

## వ్యక్తిగత క్రమశిక్షణ ఉండాలి

### మంచి ఆలోచనలకు పునాదులు వేయాలి

### –జిల్లా ఎస్పీ నరసింహ




సూర్యాపేట,భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7:విద్యార్థిని విద్యార్థులు మంచి ఆలోచనలకు పునాదులు వేసుకుంటూ భవిష్యత్తును ఉన్నతమైన స్థాయిలో ఎదిగేందుకు తీర్చిదిద్దుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా సూచించారు. సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల గ్రామ శివారులో గల తెలంగాణ గురుకుల సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల నందు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ఉన్నత లక్ష్యాలు, విజయాలు సాధించడం, సైబర్ మోసాలు, మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూల మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మంచి ఆలోచనలకు ఆదిలోనే పునాది వేయాలని, వ్యక్తిగత క్రమశిక్షణ, వ్యక్తిగత సాధన ఉండాలి అన్నారు. ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర కృషి, నిరంతర సాధన చేయాలని, విజయం సాధించిన వారి వ్యక్తిగత జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలని, మంచి స్థాయికి చేరుకోవాలని కోరారు. తల్లిదండ్రులు నాటిన మొక్కలని మొక్కలు ఎదిగి సమాజానికి ఫలాలు ఇచ్చే లాగా ఉండాలని ఆకాంక్షించారు. సమస్యలకు కుంగిపోవద్దని శారీరకంగా మానసికంగా దృఢంగా ఎదగాలని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తప్పులని అధిగమిస్తూ విజయాల వైపు వెళ్లాలి అని మంచి పుస్తకాలను మంచి స్నేహితులను ఎంచుకోవాలని అన్నారు, మన చుట్టూ చేరే కలుపు మొక్కలను గుర్తించాలని అన్నారు. సమాజంలో సైబర్ మోసాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని సైబర్ మోసాల నివారణలో నేటి పౌరులు రేపటి సైబర్ మోసాల నివారణ వారియర్స్ గా పని చేయాలి అన్నారు. మొబైలు ఇంటర్నెట్ ద్వారా జ్ఞానాన్ని పొందాలెతప్ప సోషల్ మీడియా ప్రభావానికి గురికావద్దని అన్నారు. సైబర్ మోసగాళ్లు ఆన్లైన్ వ్యాపారం పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని ఆన్లైన్ వ్యాపారం పేరు చెప్తే ఎవరు నమ్మి పెద్దమొత్తంలో డబ్బులు పెట్టుబడులు పెట్టవద్దు అని ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు. అలాగే ఇంటర్నెట్ కాల్ ద్వారా ఫేస్బుక్ ద్వారా ఇంస్టాగ్రామ్ ద్వారా లింకులు పంపించి మోసాలకు పాల్పడుతున్నారని వీటి మోసాల గురించి తల్లిదండ్రులకు మీ చుట్టుపక్కల ఉన్న వారికి తెలియజేయాల్సి ఉన్నది సైబర్ వారియర్స్ గా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది అబద్ధమని డిజిటల్ అరెస్ట్ అంటూ ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసి ఎస్బి, సిబిఐ, సిఐడి దర్యాప్తు సంస్థల పేర్లు చెబుతూ మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అంటే నమ్మవద్దు అన్నారు. అలాగే డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని యువత వీటి బారిన పడి మంచి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు ఈ డ్రగ్స్ కు దూరంగా ఉండి మంచి అలవాటు మంచి స్నేహితులను కలిగి ఉండాలని సూచించారు. పోలీసు కళాబృందం వారు సామాజిక అంశాల గురించి సామాజిక రుగ్మతల గురించి సామాజిక భద్రత గురించి పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, సూర్యాపేట రూరల్ ఎస్సై వెంకట్రాములు,షీ టీమ్స్ ఎస్సై నీలిమ,పోలీసు కళాబృందం, పోలీసు సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.


## సిక్కు గురువులు సమాజ హితం , ధర్మ రక్షణ,స్థాపన కోసం పనిచేశారు

### గురు గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి కోసం చేసిన సేవలు మరువలేనివి

### ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి

కరీంనగర్, నవంబర్ 7(భారతశక్తి ప్రతినిధి):

సిక్కుల మొదటి గురువు గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ సమాజ హితం, ధర్మ స్థాపన రక్షణ కోసం పనిచేశారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు పట్టణంలోని గురుద్వారాను సందర్శించి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ సిక్కు గురువుల బోధనలన్నీ దేశ హితం కోసం కొనసాగాయన్నారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని తెలిపారు. ముఖ్యంగా పదవ గురువు గురు గోవింద్ సింగ్ బోధనలు ధైర్యం , సమానత్వం , నిస్వార్థ సేవల కోసం కొనసాగాయని ఆయన కొనియాడారు.



గురు ప్రతి గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి , వారసత్వానికి, ధర్మ రక్షణ కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. గురు గోవింద సింగ్ ను సిక్కు మత నాయకుడిగా మాత్రమే కాకుండా భారతదేశ గొప్ప యోధుడిగా కీర్తించబడ్డారన్నారు. ముఖ్యంగా గురు గోవింద్ ను భారతీయ ఆధ్యాత్మిక నాయకుడిగా , భారతీయ సంస్కృతిలో ఒక భాగంగా ఆయనను చూస్తారని తెలిపారు. గురు గోవింద సింగ్ జీవితం అనేక విషయాలలో ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. గురుద్వారా సందర్శించిన వారిలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు రాజశేఖర్ జి , సుధాకర్ జి , బాల రాజ్ జి, భానుజీ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
## ఎకరానికి రూ.25 వేలు పరిహారం ఇవ్వాలి
## కలెక్టర్ ఏవో కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



కరీంనగర్, నవంబర్7(భారతశక్తి):ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలసి జిల్లా కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా చొప్పదండి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదనీ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అరిగోస పడుతున్న జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కనీసం సమీక్షా సమావేశం పెట్టిన దాఖలు లేవనీ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ప్రజలతో రైతులతో మమేకమై స్థానిక సమస్యల పట్ల పూర్తిగా అవగాహనతో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారన్నారు.ఇప్పుడు ఎన్నికైన చొప్పదండి శాసనస భ్యుడు ఎక్కడుంటాడో ఎవరికి తెలియదు అన్నారు.ప్రజలు మిమ్మల్ని గెలిపించింది, ఇందుకేనా అని ప్రశ్నించారు.గత రెండు సంవత్సరాల నుండి రైతుల పట్ల ఇదే తంతు కొనసాగడం బాధాకరమని అన్నారు.చొప్పదండి నియోజకవర్గంలో 300 పైచిలుకు కొనుగోలు సెంటర్లు ఉంటే, ఇప్పటివరకు పది నుండి పదిహేను శాతం వరకే సెంటర్లు ప్రారంభోత్సవం జరిగాయని చెప్పారు. ఇప్పటికైనాజిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వడ్లకు నల్లగింజ, తేమ ఉన్నా, రైస్ మిల్లర్లు వెనక్కి పంపకుండా కొనుగోలు చేయాలని, పత్తి రంగు మారినా, మ్యాచర్ తో సంబంధం లేకుండా సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, నాయకులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# 'సరోజినినాయుడు జీవితం ఎందరికో ఆదర్శం"

==============================



జీవితంలో ఏం సాధించాలన్న, చుట్టూ వున్న వారి విశ్వాశాన్ని, గౌరవాన్ని, ప్రేమవాభి, మానాలను పొంది,ఖచ్చితమైన విలువలకు కట్టుబడి ఉండాలి.అలాంటి ఒక గొప్ప మహిళ సరోజినినాయుడు గారు. దేశ మొదటి మహిళా గవర్నర్, స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, భారత కోకిల గా పిలువబడ్డ సరోజినీ నాయుడు గారి జన్మదినం సందర్భంగా

1879 వ సంవత్సరంలో ఫిబ్రవరి 13 వ తేదీన హైదరాబాద్ లో డా. అఘోరనాథ్ చటోపాధ్యాయా, శ్రీమతి వరద సుందరి దంపతులకు ప్రథమ సంతానం సరోజిని జన్మించింది. అఘోరనాథ్ చటోపాధ్యాయ ఎనిమిది భాషలలో పండితుడు. సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, గ్రీకు, జర్మనీ, హిబ్రూ, ఫ్రెంచ్, ఆంగ్లం మొదలైన భాషలు ఆయనకు అనర్గళంగా వచ్చు. నేటి నిజాం కాలేజీ మొట్టమొదటి ప్రధానోపాధ్యాయుడిగా కూడా పనిచేసారు. తల్లి వరదాదేవి పేరున్న రచయిత్రి. శ్రీమతి సరోజినీ నాయుడు తల్లి దండ్రులు విద్యావంతులు కావటం వలన, ఆమెలో చిన్నతనం నుంచే కార్యదీక్షా, పట్టుదల, విద్యపై సదాభిప్రాయం, సాహిత్యం పట్ల ఆశక్తి ఉన్నాయి.

చిన్నతనం నుంచే ఆమెకు ఇంగ్లీషు భాష పై అభిమానం ఎక్కువ. ఆ పట్టుదలా, ధ్యేయాలతోనే ఇంగ్లీషు భాషను ఎంతో శ్రద్ధగా అభ్యసించింది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ లో చదువుచున్నప్పుడే ఇంగ్లీషులో రచనలు చేయుడం ప్రారంభించింది.ఆమె పన్నెండల్ల వయుసులో మద్రాస్ విశ్వవిద్యాలయం లో మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, చదువులో గల పట్టుదలను మనం అర్థం చేసుకోవచ్చు.

సరోజినీ పదమూడేళ్ళ వయసులో "లేడి ఆఫ్ లేక్" అనే పదమూడు వందల పంక్తులతో ఉన్న కావ్యాన్ని రచించింది. ఆమెలోని ప్రత్యేకతలు గ్రహించిన నిజాంనవాబు అభిమానంతో ఆమెను విదేశాలకు పంపాలని నిర్ణయించుకుని, పరిశోధన చేసేందుకు ప్రోత్సాహమిస్తూ ఆమెకు ప్రతి సంవత్సరం నాలుగువేల రెండు వందల రూపాయులు వేతనంగా ఇచ్చేందుకు అంగీకరించాడు.సరోజినీ లండన్ కింగ్స్ కాలేజీ లోను కేంబ్రిడ్జ విశ్వవిద్యాలయ అధ్వర్యంలోని గిర్టన్ కాలేజిలోనూ విద్యాబ్యాసం చేసింది. ఆమె రచించిన కావ్యాలలో " బర్డ్ ఆఫ్ టైం, ధ గోల్డెన్ త్రెషోల్డ్, ధ బ్రోకెన్ వింగ్స్ " అనేవి చాలా ప్రసిద్ధమైనవి.

1898 వ సంవత్సరం విదేశాలలో విద్య పూర్తి చేసుకుని భారతదేశం తిరిగి వచ్చి ,అప్పటి హైదరాబాద్ ప్రధాన ఆరోగ్యాధికారి ముత్యాలగోవిందరాజులు నాయుడు గారిని కులాంతర వివాహం చేసుకుంది. ప్రముఖ సంఘ సంస్కర్త శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు వీరి వివాహం జరిపించారు. వీరి సంతానం ముత్యాల జయసూర్య నాయుడు, ప్రముఖ హోమియోపతీ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు గా, వీరి కుమార్తెలలో ఒకరైన పద్మజా నాయుడు బెంగాల్ గవర్నర్ గా పనిచేశారు.

సరోజిని నాయుడు మహిళాభివృద్ధికి ఎంతో కృషిచేసి 1906లో మహిళలకు విద్య అవసరమని దేశమంతా ఎన్నో మహిళా సమావేశాలు ఏర్పరచి మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఎంతో పాటు పడ్డారు. 1915 వ సంవత్సరం బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ మహాసభ, 1916 లో జరిగిన లక్నో కాంగ్రెస్ సభలలో ఆమె పాల్గొని ఉపన్యాసం ఇచ్చింది.భారతదేశములో గల ముఖ్యమైన, నగర, పట్టణాలు తిరుగుతూ స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలిస్తూ, మృదువుగా మాట్లాడుతూ, ఎంత కఠినమైన విషయాలైనా, గంభీరమైన ఉపన్యాసంతో అవగాహన కల్పించింది.

విశ్రాంతి లేని ప్రయాణాలతోనూ, ఉపన్యాసాలతోనూ ఆమె ఆరోగ్యం పాడైంది. 1919 సంవత్సరంలో పంజాబ్ లోని జలియన్వాల బాగ్ లో జరిగిన హత్యా కాండ సమయానికి సరోజినీనాయుడు లండన్ నగరంలో చికిత్స పొందుతోంది. అప్పటికే ఆమె గుండె జబ్బుతో ఉన్నదని బాగా ముదిరిపోయినదని తెలిసిన,ఆ పరిస్థితిలో ఉండి కూడా ఆరోగ్యాన్ని ఏ మాత్రం లెక్క చేయక పంజాబ్ గవర్నర్ డయ్యర్ మీద ఆందోళన లేవదీసింది.

స్వాతంత్ర్యోద్యమ చరిత్రల పుస్తకాలను అమ్మకూడదని, బ్రిటిష్ ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసినా, ఆ ఆజ్ఞలను ధిక్కరించి గాంధీజీ సలహాపైన ఆ పుస్తకాలన్నింటినీ ప్రతివీధిలోనూ అమ్మింది. గాంధీజీ రాజద్రోహము, నేరము క్రింద ఆరేండ్లు జైలు శిక్ష ననుభవించేందుకు వెళుతూ సరోజినీనాయుడు పై గల విశ్వాసంతో, ఉద్యమనాయకత్వం ఆమెకు అప్పగించడంటే ఆమె ఎంతటి గొప్పమహిలో మనం అర్థం చెసుకోవచ్చు.ఆమె దేశానికి చేసిన సేవల ఫలితంగా, ఆమెకు దేశంపై గల ప్రేమ ఫలితంగా కాన్పూర్ లో 1925 లో జరిగిన జాతీయు కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షురాలైంది.

దక్షిణాఫ్రికాలో భారతీయులు అనుభవిస్తున్న దుర్భర బానిసత్వాన్ని అర్థం చేసుకొని అక్కడ వారి హక్కులకోసం పోరాడేందుకు 1926 వ సంవత్సరం శ్రీమతి సరోజినీ నాయుడు దక్షిణాఫ్రికా వెళ్ళి వారికెంతో సేవ చేసింది. కెనడా, అమెరికా మొదలైన దేశాలకు 1928 లో వెళ్ళి భారతీయుల బానిసత్వాన్ని గురించీ వీరి ఆశయాల గురించీ ప్రచారం చేసింది. 1929 లో తూర్పు ఆఫ్రికా అంతా ప్రచారము చేస్తూ పర్యటించింది. గాంధీజీ అరెస్టయినది మొదలు విశ్రాంతి అనే మాటకు తావివ్వకుండా దేశ, దేశాలు పర్యటిస్తూ పీడిత భారత ప్రజల విముక్తికి ఆమె ప్రయత్నాలు చేస్తూనే ఉంది.భారతీయ ప్రతినిధిగా 1931 వ సంవత్సరంలో లండన్ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్ కు వెళ్ళింది సరోజినీ నాయుడు. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942 లో బ్రిటిష్ ప్రభుత్వాన్నెదిరించి ఎన్నో రకాలుగా స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూ, అందుకు ఫలితంగా అరెష్టు చేయబడి, దాదాపు 1945 వరకు కారాగారవాస జీవితం అనుభవించింది.

స్వాతంత్ర్యం అనంతరం శ్రీమతి సరోజినీనాయుడు దేశానికి చేసిన సేవలు దృష్టిలో ఉంచుకుని ఆమెకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి మొదటి మహిళా గవర్నర్ గా నియమించి సత్కరించడం జరిగినది.1905లొ గోల్డెన్ త్రెషోల్డ్ అనే కవిత్వం రాసి నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రపంచపు ప్రఖ్యాత గడించింది.

జీవితమంతా మానవ సేవకు, దేశసేవకూ అంకితము చేసి తన డబ్బై వ యేట 1949 మార్చి 2 వ తేదీన లక్నోలో కన్ను మూసింది. ఈమె జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 13న ఈమె చిత్రంతో ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది. ఈమె పేరున హైదరాబాదులో సరోజినీ కంటి ఆసుపత్రి ని ఏర్పాటు చేసి, విలువైన వస్తువులను సాలార్ జంగ్ మ్యూజియంలోను, జాతీయ పురావస్తు ప్రదర్శనశాలలోనూ భద్రంగా ఉంచారు.

గడప రఘుపతిరావు
రాష్ట్ర ఉత్తమఉపాధ్యాయ అవార్డు గ్రహీత.
9963499282
raghupatiraog@gmail.com

## దేశభక్తి స్ఫూర్తి మంత్రం.. 'వందేమాతరం':జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి వెంకటపతి

కడప, నవంబర్ 7(భారత శక్తి): యావత్ భారతావనిలో దేశభక్తిని నింపే స్ఫూర్తి మంత్రం వందేమాతర గేయం అని జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి వెంకటపతి పేర్కొన్నారు.

వందేమాతరం గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో శుక్రవారం 'వందేమాతరం' సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి వెంకటపతి తోపాటు గురుకుల విద్యాలయాల జిల్లా కో ఆర్డినేటర్ ఉదయశ్రీ హాజరయ్యారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాకవి బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో కాలంలో కోట్లాది మంది భారతీయుల్లో దేశభక్తి స్ఫూర్తి నింపిందన్నారు. ఇప్పటికీ దేశ వ్యాప్తంగా అదే గీతాన్ని ప్రతి విద్యాలయాల్లో ప్రథనా గీతంగా అలపిస్తున్నారన్నారు. వందేమాతరం అనేది మన దేశం పట్ల ఉన్న గౌరవం, ప్రేమ, మరియు సేవాస్ఫూర్తికి ప్రతీక అన్నారు. దేశ భక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ దేశభక్తి గీతం ఉద్యోగుల్లో కూడా జాతీయత భావాన్ని, ఐక్యతను మరింత పెంపొందిస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా భారత్ మాతా కి జై అంటూ పోలీస్ అధికారులు, సిబ్బంది నినదించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపధికల్పన అధికారి సురేష్ కుమార్, ఏ.ఓ. విజయ్ కుమార్, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరిన్టెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి%ౌ% ప్రభుత్వం మీ వెంటే, మీ పక్షానే నిలుస్తోంది: వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, నవంబర్ 07(భారత శక్తి) రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు ?1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువ గల ఉల్లిని ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే 10 కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులుని ఆదుకోలేదని సీఎం చంద్రబాబు గ్రహించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారని, దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు ,కడప రైతులు పంట పాడై భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, ఉల్లి రైతులకు హెక్టార్‌కు ?50,000 చొప్పున నష్టపరిహారం అందించేందుకు తీసుకున్న నిర్ణయం రైతుకు నిజమైన అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కర్నూలు జిల్లాలో 15232 హెక్టార్లలో, 23316 మంది రైతులకు 76.16 కోట్లు, కడప జిల్లాలో 5681 హెక్టార్లలో, 6400 మంది రైతులకు 28.41 కోట్లు మొత్తంగా 20,913 హెక్టార్లలో, 29,716 మంది రైతులకు ?104.57 కోట్ల రూపాయల లబ్ధి పొందబోతున్నారని, త్వరలోనే డబ్బులను రైతులకు అందచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉల్లి పంటకు సంబంధించిన సమస్యలను ఆయా జిల్లాలో ప్రత్యేకంగా మానిటర్ చేయడానికి ప్రక్రియ మొదలుపెట్టామని అన్నారు. వాతావరణ మార్పులు, అనుకోని మార్కెట్ పరిస్థితులు వచ్చినా కూడా ప్రభుత్వం రైతు పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యలు మా సమస్యలే. పంటకు తగిన రక్షణ, సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం మీతో ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

2020లో వైసీపీ ప్రభుత్వం ఉల్లి ధర పడిపోయినప్పుడు కేవలం క్వింటాకు ?770 మద్దతు ధర ప్రకటించి రైతులు దగ్గర ఉల్లి కొనుగోలు చేయకుండా మోసం చేశారు అని మంత్రి విమర్శించారు. జగన్ హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుండి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, రైతులకు కేవలం ?75 లక్షలు మాత్రమే చెల్లించారని ఆయన తీవ్రమైన విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం క్వింటాకు 770 రూపాయలు నిర్ణయఇస్తే , రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక నిర్ణయంతో క్వింటాకు ?1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా భారీగా కొనుగోలు జరిపించారని అది సరిపోదని హెక్టార్ కి రూ.50,000 సహాయంగా ఇస్తున్నాము అని మంత్రి గుర్తుచేశారు.

## మహిళా క్రికెటర్ శ్రీ చరణికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం

**-రూ.2.5 కోట్ల నగదు నజరానా**
**-ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం**
**-గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం**

అమరావతి, నవంబర్ 7(భారత శక్తి) :మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు.

## జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దర్గాలో ప్రార్థనలు

### -రాష్ట్ర ప్రభుత్వం తరుపున చాదర్ సమర్పించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ జిల్లా,నవంబర్ 7(భారత శక్తి) : దేశంలోనే ప్రసిద్ధ



సూఫీ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన అమీన్‌పీర్ పెద్ద దర్గాలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆ భగవంతుని ప్రార్థించానని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిలి అన్నారు.

అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రభుత్వ లాంఛనాలతో, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డితో కలిసి తలపై పూల చాదర్ పెట్టుకొని సాంప్రదాయ పద్ధతిలో దర్గాకు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఉరుసు సందర్భంగా పెద్ద దర్గాను విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు.

ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున పెద్ద దర్గా ఉరుసులో పాల్గొని చాదర్ సమర్పించడం సంతోషంగా ఉందన్నారు.450 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఈ కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలకు మన రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక , తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరుఅవుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపట్టిందన్నారు. అలాగే ప్రత్యేక వసతులను కల్పించిందన్నారు. పెద్ద దర్గా ఉరుసు లో మత సామరస్యానికి ప్రతీకగా అన్ని మతాలకు,కులాలకు చెందిన ప్రజలు పాల్గొంటారన్నారు.ఉత్తర భారత దేశంలో అజ్మీర్ ఎలాగో మన కడప నగరంలో పెద్ద దర్గాను దక్షిణ భారతదేశ అజ్మీర్ గా పిలుస్తారన్నారు. ఉరుసు మహోత్సవ సందర్భంగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఉరుసులో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలనికోరారు.

ఇతర రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వివిధ మతాలకు చెందిన ప్రజలకు నగరవాసులు ఆతిథ్యం ఇచ్చి తిరిగి వాళ్ళ గమ్యస్థానాలకు చేరేలా ప్రతి ఒక్కరు తమ వంతు సాయంగా చూసుకోవాలన్నారు.

పెద్ద దర్గాకు సంబంధించిన అన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.పెద్ద దర్గా ఆవరణలో ఎలాంటి అవాంఛనీయ చోటు చేసుకోకుండా,భారీ సంఖ్యలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు తో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయుడం జరిగిందన్నారు. పెద్ద దర్గా ఉరుసును జిల్లా ఫెస్టివల్ గా ప్రకటించడం జరిగిందన్నారు. ఉరుసు నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని ఉత్సవాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

మొదటగా రాత్రి 7-30 గంటలకు ఆసర్ ఎ ముబారక్ ఇందులో మొహమ్మ ద్ ప్రవక్త (ర ఆ ) వారి వంశీకుల పవిత్ర ఆనవాలను పీఠాధిపతి గారి ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది.అనంతరం ముషాయిరాహాలు నందు ఇదారయే అమీనీయా వార్షిక ఫంక్షన్ జరిగింది అనంతరం రాత్రి 9-40 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఉన్నతాధికారులు దిశా పోలీస్ స్టేషన్ నుండి పెద్ద దర్గా వరకు కాలినడకన చాదర్ తీసుకొని వచ్చి హజారత్ సూఫీ సర్ మస్త్ సాని చిల్లా కష్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మద్ హుస్సేనీ చీష్టి ఉల్ ఖాదరి వారి మజార్ పై సమర్పించారు. అనంతరం రాత్రి 10 గంటలకు ప్రముఖ ఖవ్వాల్ చాంద్ ఖాద్రి గారిచే గొప్ప ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫుల్లా హుసేని, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు,రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు అమీర్ బాబు,రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి కుమారుడు ఫైరోజ్ ఖాన్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి, నగర అధ్యక్షులు మస్సూర్ అలీ ఖాన్,జనసేన అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ స్థానిక టిడిపి నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి,అబ్దుల్లా, జిలానీ,దర్గా కమిటీ సభ్యులు, నిర్వాహకులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,శిష్య కోటి బృందం, తదితరులు పాల్గొని ప్రార్థనలు చేశారు.

# తెలంగాణలో బంద్ విరమించిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): తెలంగాణలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్టు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. ప్రైవేటు కాలేజీలకు ఫీజు బకాయిలు చెల్లింపునకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. యాజమాన్యాలు కోరిన రూ.1,500 కోట్ల బకాయిలలో రూ.600 కోట్లు ఇప్పటికే విడుదల చేయగా, మరో రూ.600 కోట్లు తక్షణమే విడుదల చేస్తామని, మిగిలిన రూ.300 కోట్లు కూడా త్వరలో క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలను ఈనెల 3వ తేదీ నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కాలేజీల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు, పలువురు ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు.




## ఎన్నికల సమయంలో
# సోదాలు సహజం: పొన్నం



హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): హైదరాబాద్‌లో భారత రాష్ట్ర సమితి నేతల ఇళ్లలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు చేపట్టింది. ఈ అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఎన్నికల సమయంలో సోదాలు సహజమని.. ఎవరి ఇంట్లో అయినా అధికారులు తనిఖీలు చేస్తారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ పనిచేస్తుందని తెలిపారు. ఎవరిపైనైనా ఫిర్యాదులు వస్తే సోదాలు చేయడం ఎన్నికల సంఘం హక్కు అని తెలిపారు. ప్రతిదాన్ని రాజకీయం చేయడం గులాబీ పార్టీ నేతలకు అలవాటైందని విమర్శించారు. ఇక జూబ్లీహిల్స్‌లో 10 వేల ఓట్లు కూడా భాజపాకు రావని పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నియోజకవర్గంలోనే ఆ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో భాజపా భారత రాష్ట్ర సమితి లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ధ్వజమెత్తారు.

## ఉన్నత విద్యాసంస్థల వినతిపై
# వారంలోగా నిర్ణయం తీసుకోండి: హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ ముగించింది. దరఖాస్తును పరిశీలించి వారంలో నిర్ణయం తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం పోరాటంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో 'సాంత్వన సభ' నిర్వహించేందుకు ఉన్నతా విద్యాసంస్థల సమాఖ్య దరఖాస్తు చేసుకుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉన్నందున సాంత్వన సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. పోలీసుల



నుంచి వివరాలు తీసుకోవాల్సి ఉందని హోంశాఖ జీపీ మహేశ్.. విచారణ సందర్భంగా కోర్టుకు తెలిపారు. బండ్లగూడలోని అరోరా కళాశాలలో సభ పెట్టుకుంటామని సమాఖ్య తరఫు న్యాయవాది తెలిపారు. ఎక్కడ సభ పెట్టుకోవాలన్నా పోలీసుల అనుమతి తప్పనిసరి అని హోంశాఖ జీపీ స్పష్టం చేశారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. వారంలో పోలీసులు నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణ ముగించింది.

**సాంత్వన సభ వాయిదా..**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న నిర్వహించ తలపెట్టిన సాంత్వన సభ వాయిదా వేసినట్టు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ప్రకటించింది. హైకోర్టు సూచనల మేరకు ఈనెల 14వరకు సభను వాయిదా వేస్తున్నట్టు తెలిపింది.

# హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల భారీ ఆపరేషన్..
## ఒక్క నెలలో 55 మంది అరెస్టు

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): సైబర్ నేరగాళ్ల ఆగడాలను అరికట్టేందుకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. అక్టోబర్ నెలలో 196 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి.. 55 మందిని అరెస్టు చేశారు. బాధితులకు రూ.62.34 లక్షలు అప్పగించారు. సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాల్లో రూ.107 కోట్ల లావాదేవీలు గుర్తించారు. వివిధ కేసుల్లో 8 రాష్ట్రాలకు చెందిన 55 మంది సైబర్ మోసగాళ్లను అరెస్టు చేసినట్లు శుక్రవారం పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. చైనా పౌరుల ద్వారా డిజిటల్ అరెస్టు స్కామ్ చేస్తున్నట్లు గుర్తించారు. 62 ఏళ్ల వృద్ధుడి నుంచి రూ.1.07 కోట్లు దోచుకున్న ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు గత నెలలో అరెస్టు చేశారు. అదృశ్యమైన ఫోన్ ద్వారా ముగ్గురు నిందితులు



రూ.1.95 లక్షలు దోచుకోగా వారిని కూడా అరెస్టు చేశారు. ఏపీలో ఫేక్ ట్రేడింగ్ యాప్‌తో రూ.24.17 లక్షలు మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్టు, సోషల్ మీడియా ఫ్రాడ్‌ల ద్వారా 33 సైబర్ మోసాలు జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి 31 సెల్‌ఫోన్లు, 14 చెక్‌బుక్‌లు, 9 డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

# కాంగ్రెస్ పాలనలో నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారు: హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే మూడేళ్లపాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. హామీ ఇచ్చిన గ్యారంటీలు ఎగ్గొట్టిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారన్నారని హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయి అని అంటున్నారని మండిపడ్డారు. కంటోన్మెంట్‌లో 6 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎక్కడని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ గెలిచిందన్నారు. రెండేళ్లుగా అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సినీ హీరోలను జైల్లో పెట్టిన రేవంత్ రెడ్డి.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. పీజేఆర్‌పై ప్రేమ ఉంటే.. 2023లో పీజేఆర్ కుమారుడికి ఎందుకు టికెట్ ఇవ్వలేదని



# కారును తప్పించబోయి..
# డివైడర్‌ను దాటి దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు



ఘట్‌కేసర్, నవంబర్ 07 (భారత శక్తి): జనగామ నుంచి ఉప్పల్ వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఔశపూర్ వద్ద కారును తప్పించబోయి బస్సు డివైడర్‌ను దాటి మరో రూట్లోకి దూసుకువచ్చింది. ప్రమాద సమయంలో బస్సులో 38 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఘటనాస్థలిని పోలీసులు పరిశీలించారు.

# డిసెంబర్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాదాసాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీ సంస్థ ద్వారా డిసెంబర్ 19 నుంచి 21 వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకు ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.30



లక్షలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్రప్రభుత్వం ఈమేరకు జీవో విడుదల చేసింది.

# ఆన్ లైన్ ఆర్డర్ తో నగదు గల్లంతు

ఎల్బీనగర్, నవంబర్ 07 (భారత శక్తి): ఆన్ లైన్ ఆర్డర్ ద్వారా డబ్బులు పోగొట్టుకున్న సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...మన్సూరాబాద్ శ్రీ సాయినగర్ కాలనీకి చెందిన వి. లక్ష్మీచందన ఈ నెల 1 న మింత్రాలో కుర్తా కొనుగోలు చేయాలని ఆన్ లైన్ లో ఆర్డర్ చేసింది. ఈ నెల 4 న డెలివరీ అవుతుందని తాను భావించింది. అనంతరం ఒక మహిళ తనకు తాను మింత్రాలో పని చేస్తానని ఫోన్ కాల్ చేసింది. ప్రస్తుతం ఆన్ లైన్ లో క్యాష్ అండ్ క్యారీ మెటీరియల్ ఇవ్వడం కుదరడం లేదని క్యూ ఆర్ కోడ్ పంపిస్తున్నామని దానికి నగదు పంపాలని చెప్పింది. ఇది నిజమని నమ్మిన లక్ష్మీ చందన ముందుగా రూ. 1519 పంపి తరవాత రూ. 83415 పంపింది. అనంతరం తాను సైబర్ నేరానికి గురయ్యారని భావించి పోలీస్ వారిని ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వినోద్ కుమార్ తెలిపారు.

# సుజలాం.. సుఫలాం.. సస్యశ్యామలం.. వందేమాతరం!

* స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో వాడవాడన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.













# విశాఖ నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరికి జైలు శిక్ష

అమరావతి, నవంబర్ 07 (భారత శక్తి): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విశాఖపట్నం నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరు నిందితులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ప్రత్యేక కోర్టు జైలు శిక్ష విధించింది. పాకిస్థాన్ కు కీలక సమాచారం చేరవేశారన్న ఈ కేసుకు సంబంధించి శుక్రవారం తీర్పు వెలువరించినట్లు ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది. విశాఖపట్నం జిల్లాకు చెందిన కలవలపల్లి కొండబాబు, హిమాచల్ ప్రదేశ్ కాంగ్రా జిల్లాకు చెందిన అవినాశ్ సోమల్‌ను దోషులుగా నిర్ధారించిన విశాఖలోని ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం.. వారికి ఐదేళ్ల 10 నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (UAPA) సెక్షన్ 18, అధికారిక రహస్యాల చట్టంలోని సెక్షన్ 3 కింద ఈ శిక్షలు ఖరారు చేసింది. దీంతో పాటు ఇద్దరికీ చెరో రూ.5,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఏడాది జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొంది. ఈ తీర్పుతో ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం ఆరుగురు నిందితులకు శిక్ష పడినట్లయింది. దేశ భద్రత, సమగ్రతకు ముప్పు కలిగించే ఉద్దేశంతో విదేశీ గూఢచారులు, ఏజెంట్లతో కలిసి భారత నావికాదళ స్థావరాలు, కీలక సంస్థలపై గూఢచర్యానికి పాల్పడినట్లు వీరిపై ఆరోపణలు రుజువయ్యాయి. ఎన్ఐఏ దర్యాప్తు ప్రకారం, డిసెంబర్ 2019లో కొండబాబును ముంబైలో, సోమల్‌ను కర్ణాటకలోని కార్వార్‌లో అరెస్టు చేశారు. వీరు ఫేస్‌బుక్ ద్వారా పాకిస్థాన్ గూఢచార ఏజెంట్లతో పరిచయం పెంచుకున్నారు. అనంతరం వాట్సాప్ ద్వారా భారత రక్షణ రంగ రహస్యాలు, కీలక సమాచారాన్ని పంచుకున్నట్లు తేలింది. ఇందుకు ప్రతిఫలంగా పాక్ ఏజెంట్ల నుంచి డబ్బులు అందుకున్నారు. ఇప్పటికే ఇదే కేసులో దోషులుగా తేలిన అబ్దుల్ రెహమాన్, హరూన్ లక్డావాలా, షైస్తా కైసర్, ఇమ్రాన్ గిటేలీ ద్వారా నిందితుల బ్యాంకు ఖాతాల్లోకి పాక్ ఏజెంట్లు డబ్బు జమ చేసినట్లు ఎన్ఐఏ విచారణలో వెల్లడైంది. డిసెంబర్ 2019లో ఆంధ్రప్రదేశ్ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం నుంచి ఈ కేసును ఎన్ఐఏ స్వీకరించి, మొత్తం 15 మందిని అరెస్టు చేసింది. 2020 జూన్ లో 14 మందిపై, 2021 మార్చిలో మరొకరిపై సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసింది. మిగిలిన నిందితులపై విచారణ ఇంకా కొనసాగుతోంది.

## అడ్డగోలుగా ఫీజులు పెంచుతున్నారు.. బకాయిలు ఈరోజు కాకుంటే రేపు వస్తాయి

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్సుమెంట్ అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామని తెలిపారు. తమ హయాంలోని బకాయిలు ముందుగా చెల్లిస్తామని, విద్యార్థుల జీవితాలతో మాత్రం ఆటలు ఆడవద్దని విజ్ఞప్తి చేశారు. బకాయిలు ఈరోజు కాకుంటే రేపు వస్తాయని, కానీ కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదని అన్నారు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని అన్నారు. రాష్ట్రానికి నెలకు రూ. 18 వేల కోట్ల ఆదాయం వస్తోందని, వేతనాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోను మిగిలేది రూ. 5 వేల కోట్లే అన్నారు. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చించడానికి ఏముంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో తనకు తెలుసని అన్నారు. కాలేజీలు నిబంధనలు పాటించాలని అన్నారు. ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా అని ప్రశ్నించారు. విద్య వ్యాపారం కాదని, సేవగా భావించాలని సూచించారు. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దని హెచ్చరించారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తారా? అని నిలదీశారు. ఆర్. కృష్ణయ్య కూడా వారి ఉచ్చులో పడ్డారని విమర్శించారు. ఆర్. కృష్ణయ్య, మంద కృష్ణ మాదిగ ముందుకొస్తే వారి చేతికే చిట్టా ఇస్తానని అన్నారు.

## శబరిమలలో రసాయన కుంకుమపై నిషేధం... కేరళ హైకోర్టు కీలక ఆదేశాలు

కేరళ, నవంబర్ 07 (భారత శక్తి): శబరిమల యాత్ర ప్రారంభానికి ముందు కేరళ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని శబరిమలలో రసాయనాలతో కూడిన కుంకుమ అమ్మకాలను తక్షణమే నిషేధించాలని ట్రావెన్‌కోర్ దేవస్వంబోర్డు (టీడీబీ)ను ఆదేశించింది. నవంబర్ 17 నుంచి వార్షిక మండలమకరవిళక్కు యాత్ర సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్ కె.వి. జయకుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. 2025 26 యాత్ర సీజన్‌లో యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి కేంద్రాల ('ఎడతావలంలు') వద్ద సౌకర్యాలపై స్పెషల్ కమిషనర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సుమోటోగా స్వీకరించిన పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది. యాత్రికుల కోసం పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆహారం, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని అక్టోబర్ 16న ఇచ్చిన ఆదేశాలను ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తుచేసింది. ఎరుమేలి సమీపంలోని ప్రవాహాల వద్ద యాత్రికులు ప్లాస్టిక్ షాంపూ ప్యాకెట్లను పడేస్తుండటం వల్ల కాలుష్యం పెరుగుతోందని గతంలోనే కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఆ ప్రాంతంలో ప్లాస్టిక్ ప్యాకెట్లపై నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని కొట్టాయం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. శుక్రవారం నాటి విచారణలో ఎరుమేలి గ్రామ పంచాయతీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. వలియతోడు వాగులో షాంపూ ప్యాకెట్లు, ఇతర వ్యర్థాలను ఇప్పటికీ పడేస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా 'పేటతుళ్లల్' ఘట్టంలో భక్తులు వాడే రసాయన కుంకుమ కూడా కాలుష్యానికి ఒక ప్రధాన కారణంగా మారుతోందని తెలిపారు. ఆ తర్వాత దానిని శుభ్రం చేసుకోవడానికి భక్తులు డిటర్జెంట్లు, షాంపూలు వాడటంతో నీరు కలుషితమవుతోందని వివరించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, పంబ మరియు సన్నిధానం వద్ద షాంపూ ప్యాకెట్లు, రసాయన కుంకుమ అమ్మకాలపై కఠిన నిషేధం విధించాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా, వ్యర్థాలు నీటిలో పేరుకుపోకుండా వాగులకు వలలు లేదా చెక్‌డ్యామ్‌లు ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని టీడీబీకి సూచించింది. కొచ్చిన్, గురువాయూర్ దేవస్వంబోర్డులు, చెంగన్నూర్ మున్సిపాలిటీ కూడా కోర్టు ఆదేశాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపాయి. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం, తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

## జై షా జోక్యంతో... ప్రతీక రావల్ కు అందిన వరల్డ్ కప్ విన్నర్ మెడల్

ఢిల్లీ, నవంబర్ 07 (భారత శక్తి): భారత మహిళా క్రికెట్ జట్టు బ్యాటర్ ప్రతీక రావల్ ఎట్టకేలకు తన 2025 వన్డే ప్రపంచకప్ విన్నర్ మెడల్ ను అందుకుంది. టోర్నమెంట్ ఫైనల్‌కు ముందు గాయపడి జట్టుకు దూరమైనప్పటికీ, ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రత్యేక చొరవతో ఆమెకు ఈ పతకం లభించింది. ఈ విషయాన్ని ప్రతీక స్వయంగా వెల్లడించింది. ప్రపంచకప్ టోర్నీలో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రతీక రావల్ కాలికి గాయమైంది. దీంతో ఆమె టోర్నీలోని చివరి దశకు దూరమైంది. ఫైనల్లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఆమె స్థానంలో షఫాలీ వర్మ ఆడింది. ఐసీసీ నిబంధనల ప్రకారం, ఫైనల్ మ్యాచ్‌కు ఎంపికైన 15 మంది సభ్యుల స్క్వాడ్‌కు మాత్రమే పతకాలు అందజేస్తారు. ఈ కారణంగా, నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన విజయోత్సవాల్లో వీల్‌చైర్‌లో కనిపించిన ప్రతిక మెడలో పతకం లేదు. ఈ విషయంపై ఐఏఎన్ఎస్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన ప్రతీక, "నాకు ఇప్పుడు నా సొంత పతకం ఉంది. ఐసీసీ ఛైర్మన్ జై షా గారు నా కోసం కూడా ఒక పతకం పంపమని ఐసీసీని అభ్యర్థించారు. ఆయన చొరవతో నాకు ఈ మెడల్ వచ్చింది. ఆయనకు, నా సహాయక సిబ్బందికి, మా జట్టు మొత్తానికి నా ధన్యవాదాలు. నేను జట్టులో భాగం కాబట్టి నా కోసం వారు ఒక పతకాన్ని ఏర్పాటు చేశారు" అని వివరించింది. గాయపడటానికి ముందు ఈ టోర్నీలో ప్రతీక అద్భుతంగా రాణించింది. ఆరు ఇన్నింగ్స్‌లలో 308 పరుగులు చేసి, జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచింది. ప్రపంచకప్ గెలిచిన తర్వాత జీవితం అద్భుతంగా, మాటలకు అందని విధంగా ఉందని ఆమె అభివర్ణించింది. "ప్రపంచకప్ గెలిచిన తర్వాత ప్రధాని, రాష్ట్రపతి వంటి ప్రముఖులను కలిశాం. అదొక మ్యాజికల్ ఫీలింగ్. ఆ ట్రోఫీని చూసినప్పుడల్లా దాంతో ఫోటోలు దిగుతూనే ఉన్నాం. మేం దాన్ని అంత సులభంగా వదిలిపెట్టడం లేదు. కొందరైతే ట్రోఫీని పక్కన పెట్టుకుని నిద్రిస్తున్న ఫోటోలను కూడా పోస్ట్ చేశారు" అని ప్రతీక తన సంతోషాన్ని పంచుకుంది.

## రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు.. బండి సంజయ్‌పై ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా బండి సంజయ్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి మాట్లాడారని కాంగ్రెస్ పేర్కొంది. ఈ మేరకు పీసీసీ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు అందజేసింది. నిన్న జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి సంజయ్, ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తులం బంగారం ఇవ్వడమేమో కానీ, ప్రజల వద్ద ఉన్న బంగారాన్ని కూడా గుంజుకుంటారని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవినీతి ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కుటుంబాన్ని ఒక్క కేసులో కూడా ఎందుకు జైల్లో పెట్టలేదని ప్రశ్నించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.

## శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా... రూ. 2.5 కోట్లు, గ్రూప్-1 ఉద్యోగం

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి): మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన తెలుగమ్మాయి, క్రికెటర్ శ్రీచరణిపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఆమెకు రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, గ్రూప్1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, సొంత జిల్లా కడపలో 1,000 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఏపీ సీఎంఓ ట్వీట్ చేసింది. అలాగే మంత్రి లోకేశ్ కూడా ఈ విషయమై 'ఎక్స్' వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. "శ్రీచరణి అచంచల అంకితభావం ఆంధ్రప్రదేశ్‌ను గర్వపడేలా చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమె అద్భుతమైన విజయాన్ని గ్రూప్ 1 ప్రభుత్వ ఉద్యోగం, రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, కడపలో నివాస స్థలంతో సత్కరిస్తుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది" అంటూ మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. అంతకుముందు శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో శ్రీచరణిని అభినందించిన చంద్రబాబు, ప్రపంచకప్ గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. మహిళా క్రీడాకారులకు శ్రీచరణి ఆదర్శంగా నిలిచారని, ఎంతోమందికి స్ఫూర్తినిస్తారని కొనియాడారు. ప్రపంచకప్ గెలిచిన ఆనంద క్షణాలను శ్రీచరణి సీఎం, మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీచరణి మాట్లాడుతూ... ప్రపంచకప్ గెలిచిన తర్వాత దేశ ప్రజలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు చూపిస్తున్న అభిమానానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తన కుటుంబం అందించిన ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని, ముఖ్యంగా తన మామ తనను క్రికెట్ ఆడేందుకు ఎంతగానో ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో శిక్షణ పొందానని చెప్పారు. ఈ విజయం మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు ఆయన భవిష్యత్ కార్యాచరణపై విలువైన సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఇక, ఇవాళ సాయంత్రం కడపలో ఏసీఏ, కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీచరణికి భారీ సన్మాన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## వీళ్లేం సెలబ్రిటీలు? రైనా, శిఖర్ ధావన్‌లపై సజ్జనార్ తీవ్ర ఆగ్రహం

అమరావతి, నవంబర్ 07 (భారత శక్తి): ప్రముఖ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అసహనం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో వీరికి చెందిన రూ. 11 కోట్ల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ మేరకు వార్తా కథనాన్ని తన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్న సజ్జనార్, "వీళ్ళేం సెలబ్రిటీలు?" అంటూ వ్యాఖ్యానించారు. అభిమానాన్ని కూడా సొమ్ము చేసుకునే వీరు ఆదర్శనీయమైన ఆటగాళ్లు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలై ఎంతోమంది యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రోత్సహించిన ఈ క్రికెటర్లు కూడా బాధ్యులేనని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజానికి మేలు చేయడానికి, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి సెలబ్రిటీలు మంచి మాటలు చెప్పాలని హితవు పలికారు. అభిమానించే వారిని తప్పుదోవ పట్టించి, వారి ప్రాణాలను తీయడానికి కారణం కావొద్దని సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలి



**– కళ్లెం నవజీవన్ రెడ్డి..!**

ఎల్బీనగర్, నవంబర్ 07 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్లోని అరుణోదయ కాలనీలో పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను నిర్లక్ష్యంగా నిర్వర్తిస్తే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, శుభ్రత కోసం ప్రతి కార్మికుడు తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

**వందేమాతర గీతం150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో ఏసిపి కృష్ణయ్య, సిఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించి దేశ ఐక్యతను చాటారు.**

**ఎల్బీనగర్, నవంబర్ 07 (భారత శక్తి ):**



# విదేశాల్లో బందీ అవుతున్న భారతీయ మేధస్సు...

నిరుపేదలు, సామాన్య మధ్యతరగతి పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే ఆశయంతో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫీజ్ రీఎంబర్స్ మెంట్ వ్యవహారం ఇప్పుడు పూర్తిగా నీరుగారిపోతోంది.. ప్రభుత్వం నుంచి సమయానికి పైకం అందక ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు లబోదిబోమంటున్నాయి.. కాలేజీ సిబ్బందికి జీతాలు చెల్లించలేక ఉస్సూరుమంటున్నాయి.. దీంతో విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోయాయని చెప్పవచ్చు.. ఎందుకంటే ప్రభుత్వం బకాయి ఫీజులను చెల్లించేంత వరకు విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు కట్టడి చేశాయి.. దాంతో పై చదువులు చదవాలన్న, చిన్నా చితకా ఉద్యోగాలు చేయాలన్నా వీలు లేని పరిస్థితుల్లో విద్యార్థి లోకం తల్లడిల్లుతోంది.. అంతో ఇంతో ఉన్న వాళ్లు కాలేజీ బకాయిలు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారు.. కనీసం అప్పు చేయలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రులు ఏమి చేయలేక ఉండిపోతున్నారు.. ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తుందని ఆశతో చూస్తూ ఉన్నారు..ఈ క్రమంలో ఒకటి రెండు ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు కోర్టుకు వెళ్లడం..తీర్పు వారికి అనుకూలంగా రావడం జరిగింది.. మిగిలిన కాలేజీల యాజమాన్యాలు కూడా కోర్టును ఆశ్రయించే పనిలో పడ్డాయి.. విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు..అసలు ఈ ఫీజ్ రీ యంబర్స్మెంట్ ప్రక్రియ వెనుకాల ఏదైనా కుట్ర కోణం దాగి ఉందా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి..ఇందులో వాస్తవం ఏమిటి అన్నది చూడాలి...







- అంధకారంగా విదేశాల్లో భారతీయ విద్యార్థుల భవితవ్యం..
- ఇక్కడ విద్యా బుద్ధులు నేర్చుకుని ఫారిన్ వెళ్లిపోతున్న యువత..
- అధిక సంపాదన కోసం కన్నభూమికి ద్రోహం అంటున్న విశ్లేషకులు..
- ఇక్కడ అవకాశాలు లేవు అందుకే వెళ్తున్నారంటున్న మేధావులు..
- ప్రమాదకర పరిస్థితుల్లో విదేశాల్లో నివసిస్తున్నారు..
- ఎప్పుడు, ఏవైపు నుంచి గన్ పేలుతుందో..? ప్రాణాలు ఎప్పుడు పోతాయో తెలియని పరిస్థితి...
- విదేశాల్లో ఉన్నారని తల్లిదండ్రులు చెప్పకోవడం తప్ప ఒరిగేది ఏమీ లేదు..
- తల్లిదండ్రుల అంత్యక్రియలు కూడా వీడియో కాల్ లో చూడాల్సిన దుర్భర స్థితి..
- ప్రభుత్వం కళ్లు తెరిస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదు..
- వారికి తగిన ప్రోత్సాహం, వేతనం ఇవ్వగలిగితే ఎందుకు ఫారిన్ ను ఎంచుకుంటారు..
- పోనీ ఇక్కడ ప్రభుత్వం దగ్గర నిధులు లేవా..? బోలెడన్ని ఉన్నాయి..
- ఆ నిధులను మింగడానికి తప్ప మన యువత కోసం ఎందుకు ఖర్చుపెడతారు..
- రాజకీయం సరిగ్గా లేని కారణంగా.. విదేశాలకు వలస వెళ్లడం జరుగుతోంది..
- ఇదిలాగే కొనసాగితే ఇండియా పూర్తిగా ఖాళీ కావడం ఖాయం..
- ప్రభుత్వం కళ్లు తెరవాలని డిమాండ్ చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..



(స్పెషల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, నవంబర్ 07 (భారత శక్తి) :

ఇటీవలి కాలంలో అనేక మంది భారతీయ విద్యార్థులు విదేశీ నేలపై దురదృష్టకరంగా, దుర్భరంగా ప్రాణాలు కోల్పోయారు. కొందరు ఉద్యోగాలు దొరకక ఆత్మహత్యలు చేసుకున్నారు, ఇంకొందరిని అక్కడి స్థానికులు దాడి చేశారు. ఇలాంటివి వింటున్నప్పుడు అందరి హృదయాలు ద్రవిస్తూ ఉంటాయి.. మరి దీనికి కారణం ఎవరో.. వాళ్ళు మాత్రం స్పందించడం లేదు.. అదే మన పాపం..

ప్రపంచం ఎంత ఆధునికమైనా... మన బిడ్డలకు అక్కడ భద్రత కల్పించే వ్యవస్థ అంతగా లేదన్నది తల్లిదండ్రులు గ్రహించాలి.. ముఖ్యంగా నాయకులు, ప్రభుత్వాలు గ్రహించాలి.. ప్రతి ఏడాది లక్షలాది మంది విద్యార్థులు విదేశాలకు వెళ్తున్నారు.. ఎక్కువగా అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలకు వెళ్తున్నారు ఇలా ఎందుకు జరుగుతోంది...?

ఎందుకంటే మన దేశంలో ఉన్న విద్యా అవకాశాలపై విశ్వాసం తగ్గింది. ఉపాధి అవకాశాలు మృగ్యమై పోయాయి.. ముఖ్యంగా మన ప్రభుత్వం ఇచ్చే రీసెర్చ్ సపోర్ట్, ఇన్నోవేషన్ ప్రోత్సాహం చాలా తక్కువ. కానీ దయచేసి ఆలోచించండి..వాళ్లు చదువుకుని వచ్చిన తర్వాత ఎక్కడ పని చేస్తున్నారు? విదేశీ కంపెనీల్లోనే కదా! భయంకరమైన వాస్తవం ఏమిటంటే మన మేధస్సు మన దేశం కోసం కాదు, విదేశాల కోసం పనిచేస్తోంది.

**అసలు ప్రభుత్వం చేయాల్సింది ఏమిటి..?**

విద్యా వ్యవస్థలో ప్రామాణికత పెంచాలి. ప్రపంచ స్థాయి రీసెర్చ్ సెంటర్స్, స్టార్టప్ ల్యాబ్స్ సృష్టించాలి. మరీ మరి ముఖ్యంగా ప్రతిభకు అవకాశాలు ఇవ్వాలి. ఆ దిశగా కృషి చేయాలి.. యంగ్ సైంటిస్టులు, టెక్ స్టూడెంట్స్‌కు ఇండియాలోనే అంతర్జాతీయ స్థాయి ఫండింగ్ ఇవ్వాలి. విదేశాల్లో ఉన్న విద్యార్థులకు భద్రతా హామీ ఇవ్వాలి. ప్రతి దేశంలో ఇండియన్ స్టూడెంట్ హెల్ప్ సెల్స్ ఏర్పాటు చేసి, ఎమర్జెన్సీ సపోర్ట్ లైన్ కల్పించాలి. ఇక రివర్స్ బ్రెయిన్ డ్రైన్ ను ప్రోత్సహించాలి.

విదేశాల్లో చదువుకున్నవాళ్లు తిరిగి వచ్చి మన దేశంలోనే పరిశోధన, పరిశ్రమల అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. మన మేధస్సు మనకే వాడుక కావాలి.. అయితే ఇప్పుడు కొంతమంది విద్యార్థులు తమ చదువు అనంతరం ఇండియాకి తిరిగి వస్తున్నారు..అమెరికాల్లాంటి దేశాల్లో పెద్ద పెద్ద కంపెనీల ఆఫర్లను తిరస్కరించి మన దేశంలోని పెద్ద పెద్ద నగరాల్లో ఇన్నోవేషన్ స్టార్టప్ లు ప్రారంభిస్తున్నారు..

వాళ్లంతా ఇంకో దేశానికి మా మేధస్సు ఇచ్చి వెళ్ళిపోము.. నా మాతృదేశానికే అంకితం చేస్తాం.. అని చెబుతున్నప్పుడు ఎంతో గర్వంగా అనిపిస్తుంది.. ఇదే మనందరికీ కావాల్సిన ఆలోచన. మన పిల్లల కలలు ఎక్కడ నెరవేరినా.. వారి గుండె, వారి సేవ భారతదేశానికి మేలు చేయాలి. అని తల్లిదండ్రులు భావించాలి..

ముఖ్యంగా ప్రభుత్వం కంట్రిబ్యూషన్ అవసరం.. భారతీయ మేధస్సును, భారతీయ పౌరుషాన్ని, భారతీయ కృషిని, భారతీయ రక్తాన్ని విదేశాలకు ఎగుమతి కాకుండా చూడాలి.. అవసరమైతే అందుకోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టగలగాలి.. ఖర్చయినా పైకం ఎక్కడికీ పోదు.. అది ఈ గడ్డ మీదే నిక్షిప్తమై ఉంటుంది.. ' సేవ్ ఇండియన్ బ్రైన్స్.. డోంట్ మేక్ ఇట్ యూస్ లెస్ డ్రైన్స్ ' అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




చిత్రా లేఅవుట్ చిల్డ్రన్ పార్క్ లో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా చిత్రా లేఅవుట్ కాలనీ సభ్యులు వందేమాతరం గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు పి.ఇంద్రసేనా రెడ్డి ప్రధాన కార్యదర్శి యస్.రామచంద్రరావు సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు ఆర్ ఎల్ నరసింహ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జీ.మధుసూదన్ రెడ్డి కిషోర్ రెడ్డి, చిత్రా లేఅవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇతర వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్, నవంబర్ 07 (భారత శక్తి ):

## మృతుల కుటుంబాలకు రూ.కోటి ఇవ్వాలి

- ధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- రోడ్డు విస్తరణ వేగవంతం చేయాలి : ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవితక్క డిమాండ్





చేవెళ్ల, నవంబర్ 07 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద టిప్పర్ - ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పీఎంఆర్ మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది.. ఎక్కడికి వెళ్తున్నారు.. వారి కుటుంబ స్థితిగతులు, ఆసుపత్రిలో అందుతున్న చికిత్సపై వాకబు చేశారు.అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం జరిగి 19 మంది మృత్యువాత పడడం, 30 మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడ్డ వారంతా నిరుపేదలేనన్నారు. గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు, విశ్రాంతి అవసరం. వీరికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రమాదానికి ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. ఎన్ హెచ్ 163 లో నిర్మాణ లోపాలు ఉన్నాయన్నారు..ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్నిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాద బాధితులు, ప్రజలు రోడ్డు విస్తరణ చేపట్టాలని తాండూరులో ధర్నా చేశారు. వీరి బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కానీ ధర్నా చేసిన 30 మందిపై కేసులు నమోదు చేయడం పట్ల ఆమె మండిపడ్డారు. నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆమె బస్సు ప్రమాద సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్శనలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ముస్తఫా జాగృతి నాయకులు, తదితరులు ఉన్నారు.

### సీసీ రోడ్ల నిర్మాణ పనులను

## పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి...!



ఎల్బీనగర్, నవంబర్ 07 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్లోని వసంత్ నగర్ కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీవాసుల సౌకర్యార్థం, రవాణా ఇబ్బందులు తొలగించడానికి ఈ సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా మరియు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు వారు తెలిపారు, అదేవిధంగా వసంత్ నగర్ కాలనీ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటానని వారు కాలనీవాసులకు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చంద్రశేఖర్ , అయ్యప్ప రెడ్డి, జంగారెడ్డి, వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు పిట్టల జంగం కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.